Rgd N. H.45 Estd: 1925
GOLKONDA PATRIKA: HYDERABAD
సంపుటి: 8 సంచిక: 219
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: శనివారం
17-9-1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ;

అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వారి తామరమందునే వాడుడు
అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

గోదావరి లోయప్రాజెక్టును అసంపూర్తిగా వదలడం అనుచితం

అవసరమైన దానికై ప్రత్యేక ఋణాన్ని సేకరించాలని సభ్యులవాదన

స్థానిక సంస్థలకు ప్రభుత్వ సహాయం

1954-55 లో రు. 9 లక్షల 74 వేలు

హైదరాబాద్, సెప్టెం 16

1954-55 సంవత్సరంలో మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, టౌన్ కమిటీలకు రాష్ట్ర ప్రభుత్వం రు. 974 వేల గ్రాంటుల ఇచ్చినదని గోవిందరావుమోరె (కాంగ్రెస్) వేసిన ప్రశ్నకు స్థానిక స్వపరిపాలనా మంత్రి గోపాల్‌రావు ఎక్బోటే నేడు రాష్ట్ర అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానమిచ్చారు.

1954-55 లో హైదరాబాద్ కార్పొరేషన్‌కు రు. 514 వేలు లభించినవి, 1953-54లో దీనికి రు. 257 వేలు మాత్రమే ఇవ్వబడి ఉండెను. సికింద్రాబాద్ మునిసిపాలిటీకి 1954-55 లో రు. 154286, ఇతర మునిసిపాలిటీలకు ఇదే కాలంలో రు. 316714 లభించినవి.

స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి (పి-డి-ఎఫ్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ పంచాయతీ చట్టం లేక నిబంధనలననుసరించి పోటీలు చెందిన అభ్యర్థులు పంచాయతీలకు నామినేట్ చేయకూడదనే నిషేధం ఏమీలేదని పంచాయతీ ఎన్నికలలో ఓడిపోయినవారిలో ప్రభుత్వం తిరిగి నామినేట్ చేసిన కొందరి పేర్లను తెలిపారు.

ఇంకొక ప్రశ్నకు వీరు సమాధానమిస్తూ సాయంకళాశాలలో పోస్టుగ్రాజ్యుయేట్ తరగతుల తెరచే ప్రతిపాదన ఉస్మానియా విశ్వవిద్యాలయం ముందు ఏదీ లేదని అన్నారు.

శ్రీ ఎక్బోటే, కె. ఆర్. వీరాస్వామి (యు-పి-పి)కి ప్రత్యుత్తరమిస్తూ, ఇంతవరకు భారతదేశపు ఏ ప్రాంతపు అభ్యర్థులకయినా ప్రయివేటుగా ఎం. ఎ. లు కూర్చొనడానికి అవకాశమిస్తున్న నాగపూర్ విశ్వవిద్యాలయం ఒక్కటుప్ప భారత్‌వాసులకు అవ్వ మిగతా వారికి ఈ సౌకర్యాన్ని కలిగించడం ఆపివేసినదన్న సమాచారం తమకు తెలియదని అన్నారు. నాగపూర్ విశ్వవిద్యాలయ నిర్ణయాలతో హైదరాబాద్ ప్రభుత్వానికి సంబంధంలేదని తెలిపారు.

వాణిజ్య పరిశ్రమల ఉప మంత్రి విరూపాక్షప్ప, పెండేం వాసుదేవకు 1955లో గడచిన ఎనిమిది నెలలందు 84 చేనేత సహకార సంస్థలకు చేనేత పథకం అమ్మకంపై రు. 2.94 లక్షలు సబ్సిడీ ఇవ్వబడినదని 1954లో 139 చేనేత సహకారసంస్థలకు రు. 2.99 లక్షల సబ్సిడీ ఇవ్వబడినదని తెలిపారు.

బి. కృష్ణయ్య (పి-డి-ఎఫ్)కు చేనేత వస్త్రాల శుద్ధం చేయుటకు పథకం చేయుటకు హైదరాబాద్‌లో ఒక కేంద్ర యార్న్ బ్యాంకు ఏర్పాటు చేయ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని శ్రీ విరూపాక్షప్ప సూచించారు.

కె. ఎల్. నరసింహారావు (పి. డి. ఎఫ్)కు ప్రాథమిక చేనేత సహకార సంస్థలు ముఖ్యముగా, ఫైన్, సూపర్ ఫైన్ వస్త్రాన్ని ఉత్పత్తి చేస్తున్నవని ఇది సాధారణంగా చీరెలు, రవికెల గుడ్డలు, ధోవతులు, అంగీలు, కోట్ల గుడ్డలు, తువ్వాలలు, బెడ్‌షీట్లు, పర్దా బట్టలు, రుమాళ్ళు, లుంగీలు, దస్తీలు అయిఉంటవని ఇక కూర్చు సూలు నెంబరు మరియు పిళ్ళబట్టి నిర్ణయంపబడుతుందని వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి వివరించారు.

సెన్సు ఫండ్‌నుండి భారత ప్రభుత్వం చేనేత పారిశ్రామిక సంఘాలకు అప్పుల ఇచ్చినది. అయితే వార్షిక వాటాలలో తిరిగి చెల్లించుటలో వడ్డీ తీసుకుండా సొసైటీలలోని చేనేత కార్మికుల ఒక్కొక్కరికి మూడు రూపాయల చొప్పున ఇవ్వబడినవి. (యు-పి-ఐ)

దున్నేవానికే భూమి

బొంబాయి ప్రభుత్వబిల్లుపై తీవ్ర విమర్శ

పూనా, సెప్టెం 16

పూనా బార్ అసోసియేషన్ బొంబాయి ప్రభుత్వ "దున్నేవానికే భూమి" బిల్లును తీవ్రంగా విమర్శిస్తూ అది సమాజంలో అధ్వాన్నపు పరిస్థితిని కలిగించునని పేర్కొన్నది.

దేశమంతా సమాజవ్యవస్థ మొత్తముపై ఒకేవిధమైన విధానాన్ని అవలంబించడానికి తగు చర్యలు గైకొనబడే వరకు అట్టిపొందరపాటుచర్యలు గైకొనరాదని బార్ అసోసియేషన్ ప్రభుత్వానికి సలహా యిచ్చింది.

ఈబిల్లుపరిశీలించి నివేదికను సమర్పించవలసిందిగా బార్ అసోసియేషన్ నియమించినకమిటీ ఈబిల్లు చిన్న భూస్వాములు లేక కౌలుదార్లు లేక దున్నేవారి ఆర్థికపరిస్థితిని తగుపరచక అవసరకాల వివాదాల్ని కలిగించునని పేర్కొన్నది.

లోకసభ సెషన్

న్యూఢిల్లీ, సెప్టెం 16

లోకసభ ప్రస్తుత సెషన్ ఇరుకోట్లలో ఆమోదింపబడినట్లు నేడు స్పీకర్ వెల్లడించారు. అనగా అక్టోబరు 1 న శుక్రవారంవరకు సెషన్ సాగుతుంది.

రాష్ట్ర శాసనసభలో తీర్మానంపై అసంపూర్తి చర్చ

హైదరాబాద్, సెప్టెంబర్ 16

రెండవ పంచవర్ష ప్రణాళికలో గోదావరిలోయ ప్రాజెక్టు రెండవ భాగాన్ని చేర్చుటకు కేంద్ర ప్రభుత్వాన్ని ప్లానింగ్ కమీషన్‌ను కోరుతూ ప్రతిపక్ష సభ్యుడు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేడు శాసనసభ అసంపూర్తిగానే చర్చించి వదలివేసినది.

ఈ ప్రాజెక్టు రెండవ దశ ఆదిలాబాద్, కరీంనగర్, నల్లగొండ, నిజామాబాద్, నాందేడ్ జిల్లాలకు అత్యంత ఉపయోగకరమైనదని కావున ఈ ప్రధానమైనప్రాజెక్టును రెండవ పంచవర్ష ప్రణాళికలో స్థానం ఉండాలని తీర్మాన ప్రతిపాదకుడు కె. ఎల్. నరసింహారావు (పి. డి. ఎఫ్.) వాదించారు.

రెండవ పంచవర్ష ప్రణాళికలో కృష్ణా ఎగువ ప్రాజెక్టుకుగూడా స్థానం కల్పించాలని శేషగౌడ (యు. పి. పి) దీనికి ఒక సవరణను ప్రతిపాదించాడు.

శాసనసభలోని దాదాపు అన్ని పక్షాలసభ్యులు పట్టేళ్ళ జాబితాలో గోదావరి లోయప్రాజెక్టుకు స్థానం కల్పించాలన్న వాదనను సమర్థించారు. కాని కొందరు కాంగ్రెస్‌సభ్యులు ముఖ్యంగా ఎం. నరసింగరావుగారి లాంటివారు తేలికగా అంచనాలు వేయకూడదని ప్రత్యక్షంగా ఎదుర్కొనవలసిన సమస్యలనూర్చి ఆలోచించాలని ప్రాజెక్టుల చేపట్టడమంటే మా ఇలు కాదని బోలెడంత డబ్బు కావాలని నందికొండలాంటి ప్రధానప్రాజెక్టును రెండవప్రణాళికలో చేర్చిన కొన్నివిషయాన్ని విన్నరింపగూడదని అన్నారు.

పబ్లిక్ వర్క్సు మంత్రి డాక్టర్ జి-ఎస్-మేల్కోటే ఏదైనా ప్రాజెక్టును చేర్చడం మానడం అనేది మొత్తం దేశపు ప్రణాళిక రాష్ట్రానికి కేంద్రం నుండి లభించే సహాయం దృష్ట్యా ఆలోచించవలసియుంటుందని హుయిద్రాబాద్‌కు రెండవ పంచవర్ష ప్రణాళికలో రు. 113 కోట్లు మాత్రమే కేంద్రం అలాట్ చేసినదని ఇటీవల పరిశీలనలు మైనర్ ప్రాజెక్టులకయి ఇంకొక నాలుగు కోట్లు లభించగలవని అన్నారు. ఈ మొత్తాలుగాక కేంద్రం స్వయంగా చేపట్టేది రు. 2250 కోట్లస్కీములలో మనకు కొన్ని లభించగలవని తెలిపారు.

గత అనధికారిక దినంనాడు అసంపూర్తిగా చర్చించి వదలివేసిన గోదావరీతీర్మానాన్ని వాయిదా వేయాలన్న ప్రతిపక్ష నాయకుడు పి. డి. దేశ్‌ముఖ్ ప్రతిపాదనను ఈ తీర్మానం ప్రవేశపెట్టబడటానికి ముందుగా శాసనసభ ఆమోదించినది.

శాసనసభ రేపు ఉదయం 9 గంటలనుండి ఒంటిగంట వరకు సమావేశమవగలదు. శాసనసభ అనీ, సోమవారాలు సమావేశమవదని ప్రకటించారు స్పీకర్.

కె. వెంకటరామారావు (పి-డి-ఎఫ్) గోదావరి ప్రాజెక్టు రెండవ ప్రణాళికలో చేర్చబడవలెనని వాదిస్తూ ఒకతడవ మొదలు పెట్టిన దానిని అసంపూర్తిగా వదలివేయడం సరికాదని అన్నారు. ఈ ప్రాజెక్టు క్రింద ప్రాంతాలు చాలా వెనుకబడి ఉన్నవని ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని అన్నారు.

ఎన్. ఎల్. శాస్త్రి (కాంగ్రెస్) గోదావరి ప్రాజెక్టుకు ఎవరూ వ్యతిరేకతను తెలుపడం లేదని మన ఆర్థిక పరిస్థితులనుబట్టి ఏదేనికి ముందు తీర్జీ ఇవ్వడం ఉచితమో ఆ విధంగా చేయబడుతున్నదని అభిప్రాయపడినారు.

ప్రతిపక్ష నాయకుడు పి. డి. దేశ్‌ముఖ్ గోదావరి ప్రాజెక్టుకు ప్రభుత్వం అవసరమైన ప్రత్యేక ఋణాన్ని సేకరించాలని దీని రెండవ దశను ఆలస్యంచేయడం సరికాదని పెద్దప్రజాందోళన తత్ఫలితమే నందికొండ ప్రాజెక్టు రెండవ ప్రణాళికలో చేర్చబడినదని గోదావరి ప్రాజెక్టుకై ఇట్టి విధంగానే ప్రజాభిప్రాయాన్ని రేకెత్తించడం అవసరం కాగలదేమోనని, రెండవ ప్రణాళికలో దీని చేర్చుటకు వీలు ఇవ్వబడుట తత్ఫలితమో అని మూడవ ప్రణాళికలో గూడా ఉత్పన్నం కావచ్చునని కావున దీనిని ఎప్పుడయితే కేంద్రేపట్టడమే మంచిదని అన్నారు.

ఇంకా ఈ చర్చలో శ్రీహరి నారాయణరావు వకీల్, శంకరప్పపోచమూడి, కాశీనాథం (కాంగ్రెస్) శరణగౌడ (యు-పి-పి) ఉప్పలమల్లూర్, కె. శ్రీనివాసరావు, కె. రామారెడ్డి, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి (పి-డి-ఎఫ్) గారలు మాట్లాడారు.

(ఎ-ఎన్-ఎస్, యు-పి-ఐ)

శ్రీరామమూర్తి నాయుడు

హుయిద్రాబాద్, సెప్టెం 16

రామమూర్తి నాయుడు గత మునిసిపల్ కార్పొరేషన్ సభ్యత్వానికి నేడు రాజీనామా అందచేశాడు.

5 వేల గ్రామ పంచాయతీలు

హుయిద్రాబాద్, సెప్టెం 16

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో రాష్ట్రంలో 5 వేల గ్రామపంచాయతీలు నిర్వరచబడగలవని స్థానికస్వపరిపాలనామంత్రి గోపాల్‌రావు ఎక్బోటే నేడు అసెంబ్లీలో తెలిపారు.

అభివృద్ధిస్కీముల అమలులో గ్రామాలు నిర్వహించవలసిన పాత్ర ప్రధానమని, గ్రామపంచాయతీల ఇంకా ప్రజాస్వామికంగా అభివృద్ధిపరంగా చేయుటకు వచ్చే శాసనసభ సమావేశంలో ఒకబిల్లు ప్రవేశపెట్టబడగలదని గూడా అన్నారు. (యు.పి.ఐ.)

పోలీసు ఉద్యోగుల అరెస్టు

నాగపూర్, సెప్టెం 16

కల్యాణసింగ్ అనేవానికి ఒక విషయాన్ని ఒప్పించే నిమిత్తం అతనిని తీవ్రంగా కొట్టిన నేరానికి రాష్ట్రప్రభుత్వం సెప్టెంబరు 13 వ తేదీన జబల్‌పూర్ జిల్లా రిధి పోలీసుస్టేషనుకు చెందిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఇరువురు సబ్‌ఇన్‌స్పెక్టర్లతోసహా అరుగురు పోలీసు ఉద్యోగులను అరెస్టు చేసింది.

వారిపై ఐ-పి-సి 304 మరియు 43 సెక్షన్లక్రింద కేసులు పెట్టబడినవి.

రెండు అనధికార బిల్లులత్రోసివేత

రాష్ట్ర శాసనసభ అనధికారిక దిన సమావేశ వివరాలు

హుయిద్రాబాద్, సెప్టెం 16

రాష్ట్రశాసనసభ అనధికార తీర్మానాలు చర్చించుటకు ప్రత్యేకింపబడిన నేడు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన రెండు బిల్లులు సభ తిరస్కరించినది. గ్రామ పంచాయతీల చట్టాన్ని సవరించి స్వల్ప ఇరిగేషన్ ప్రాజెక్టులు తదితర పనుల చేపట్టుటకై గ్రామపంచాయతీలకు అధికారమిచ్చుటకు ఒకబిల్లు, ఫ్యాక్టరీల చట్టము మరియు దుకాణాలు వ్యాపారసంస్థల చట్టము నిర్వహణ క్రిందికి వచ్చు పనివారలకు మేనెలజీతం తేదీన సెలవుగా ప్రకటించుటకు మరొకబిల్లును ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించారు.

గ్రామపంచాయతీ చట్టమునకు సవరణను ప్రతిపాదించే బిల్లును ప్రతిపక్ష నాయకుడు పి-డి-దేశ్‌ముఖ్ ప్రవేశపెట్టారు. ఇకను గ్రామపంచాయతీలకు స్వల్ప నీటిపారుదల ప్రాజెక్టులచేపట్టే అధికారముండాలని అన్నారు. ప్రస్తుత చట్టములో ఇట్టి ప్రాజెక్టుల అమలుకు కాంట్రాక్టు తీసుకొనే అధికారము గ్రామపంచాయతీలకు కలదు. నేడు గ్రామ పంచాయతీల ప్రాధాన్యం పెరుగుతున్నదని ఇది ఇట్టిపనుల కాంట్రాక్టుకు తీసుకొనడంకాక స్వయంగా చేపట్టే అధికారం ఉండాలని దేశ్‌ముఖ్ అన్నారు. ఈవిధంగాచేయుటవల్ల ఇట్టి పనులు త్వరితంగా తక్కువ ఖర్చుతో పూర్తి చేయబడగలవని అన్నారు వీరు.

స్థానిక స్వపరిపాలనా మంత్రి గోపాల్ రావుఎక్బోటే, దీనివ్యతిరేకిస్తూ ఈ సమావేశంలోగాని వచ్చే సమావేశంలోగాని ప్రభుత్వమే ఇట్టి అంశాలు గల ఒకబిల్లును ప్రతిపాదింపబోతున్నదని పంచాయతీలకు ఇట్టి కార్యభారాన్ని అప్పగించే ముందు వాటి ఆర్థిక స్థోమత నిర్వహణ సామర్థ్యాన్నిగూడా చూడవలసి ఉంటుందని అన్నారు. ద్వితీయ పంచవర్షప్రణాళికా కాలంలో ఇది ప్రధాన పాత్రను నిర్వహించవలసిన విషయం సూచనా నిమిత్తమే, ప్రభుత్వమే పనుగ్రహించిన బిల్లును పరిశీలనకు పెట్టబోయేముందు ఈ కొద్దిమార్పుతో బిల్లు అనవసరం. సభ్యులు తమ విషయాన్నిగమనించాలి," అన్నారు.

దీనిపై ఓటింగు కోరగా 58 బిల్లును వ్యతిరేకించారు. 40 మంది అనుకూలాన్ని పరిగణించారు.

మహ్మద్ మొహియుద్దీన్ (పి-డి-ఎఫ్) మే తీనాన్ని సెలవుగాప్రకటించుటకై బిల్లును ప్రతిపాదించారు. ఇది కార్మికుల అంతర్జాతీయ పండుగ అని ప్రభుత్వం దీని పెయిడ్ హాలిడేగా ప్రకటించే అధికారాన్ని కలిగిలేనందున ఇందుకై శాసనాన్ని చేయవలసిందిగా కోరారు.

కార్మిక మంత్రి డా॥ మేల్కోటే ఇందుకు కారణం చేయవలసిన అవసరం లేదని ఒక్క బ్యాంకు మరియు ట్రెజరీ సెలవు దినాలు మినహా మిగతా బాజీకి ప్రత్యేక శాసనముంటూ లేదని మరియు రిపబ్లిక్ దినము స్వాతంత్ర్య దినము లాంటివి ప్రభుత్వ కార్యవర్గ అధికారాన్ని అనుసరించే సెలవులుగా పరిగణింపబడుతున్నాయని ప్రభుత్వం ఇంతవరకు మే దినం కార్మికులకు సెలవు దినంగా ప్రకటిస్తూ వస్తున్నదని దీనికి ప్రజలు మేదినమెట్లు మహాద్భాగ్యం లభిస్తున్నదని నూచించారు.



132 గంటలు నిర్విరామంగా సైకిల్‌పై త్రొక్కి ప్రపంచపు కొత్త రికార్డును నిర్వరచిన జోసఫ్. పి. థోలత్, డాక్టర్ జి. ఎస్. మేల్కోటే ఈ జులై నెల యువకుని అభినందించు చుండుట ఈ ఫోటోలో కానవచ్చును.

నిర్విరామ సైక్లింగ్‌లో కొత్త ప్రపంచ రికార్డు

మలబార్ యువకుడు జోసఫ్ ఘనవిజయం

హైదరాబాద్, సెప్టెం 16

132 గంటలు నిర్విరామంగా సైకిల్ త్రొక్కిన మలబార్ యువకుడు జోసఫ్ పి. థోలత్ కొత్త ప్రపంచ రికార్డును నేడు యేర్పరచాడు ఇక్కడ. దాదాపు 25 వేలకు పైగాప్రజలు ఈతని సాహసోపేతమైన ప్రదర్శనను అత్యంత శ్రద్ధాసక్తులతో వీక్షించి ప్రశంసించినారు.

జోసఫ్ జడ్జీలు సరిగా ఈ రాత్రి 10-30 నిముషాలకు సైకిల్‌పై నుండి దిగుతారు. గడువు సమీపిస్తున్న కొద్దీ ప్రజలలో ఉత్సాహం అధికమై జోసఫ్‌ను చుట్టివేశారు. ఈ వీరుని చూడాలనే ప్రజల ఆసక్తి కృతిమించి త్రొక్కి సలాట రూపాన్ని దాల్చడం వల్ల ఇద్దరు గాయపడటంగూడా సంభవించినది. ఈ ఆరు రోజుల నిర్విరామ సైకిలింగ్‌ను నుంక్రులు ఉభయ నగరాల ప్రముఖులు చూచారు. ఫిట్నెస్ గ్రౌండ్ నందు అన్ని రోడ్లు అధికసంఖ్యగా కాన్సు ఏర్పడి త్రొక్కి వేసి వంతొలికి సలాడింది. మేయర్ మహబూద్దీన్‌ఖాన్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెం 16

నిర్విరామసైకిలింగ్‌లో ప్రపంచరికార్డును అధిగమించి ప్రయత్నించిన జోసఫ్ పి. థోలత్‌కు రు. పెన్యూ రూపాయలు బహుకరించ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేడు సమావేశంలో నిర్ణయించినది. ఇతనిని కార్పొరేషన్ సన్మానించగలదు.

భారతదేశంలోగల 88 కొరియా ఖైదీలు

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 16

స్వదేశాలకు వెళ్ళనొల్లని 82 మాజీ కొరియా యుద్ధ ఖైదీల పోషణ వ్యయానికై తమయే వాట్లను చేయవలసినదిగా భారతదేశం సమితి జనరల్ అసెంబ్లీని కోరినది. వీరి ఖర్చును భారతదేశమే ఇప్పటివరకు భరిస్తూ వస్తున్నది.

సంయుక్త రాజ్యసమితిలోనిభారత ప్రభుత్వ శాశ్వతప్రతినిధి ఆర్థర్ లాల్ ఈ సందర్భంలో సమితి ప్రధాన కార్యదర్శికి ఒక మెమోరాండాన్ని అందచేశాడు. ఈ మెమోరాండంలో ఈ విధంగా కలదు:-

76 మంది కొరియన్ ఖైదీలు 12 మంది చైనీయులు తమ దేశాలకు వెళ్ళనొల్లక తటస్థ దేశాలలో ఉండవలసినందువల్ల 1954 డిసెంబరు 8 న తేదీన వీరు భారతదేశానికి తీసుకొనబడినారు. వీరిని తీసుకొని వచ్చే ముందు భారతదేశం వీరి నిర్వహణ ఖర్చులను భరించింది. కాబట్టి సమితి సర్వసభ్య సమావేశం వీరి ప్రతినిధులకై తగిన ఏర్పాట్లు చేయవలెను. (యు-పి-ఐ)

ప్రపంచ వాతావరణం లోసి మార్పు

భారత విదేశాంగవిధానమే మూలమని శ్రీ ఆర్.కె. నెహ్రూ

అలహాబాదు, సెప్టెం 16

భారతదేశాంగవిధానం ప్రపంచ వాతావరణంలోఎంతో మార్పును తెచ్చినట్లు ఇక్కడ ఒకసమావేశంలోమాట్లాడుతూ చైనాలో భారతరాయబారిగా పనిచేస్తున్న శ్రీ ఆర్.కె. నెహ్రూ అన్నారు.

ఇక్కడ అలహాబాదులోని ప్రపంచ వ్యవహారాల కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ 1947 నుండి విదేశాంగ విధానం ఎలా అభివృద్ధి చెందుతూవచ్చినదీ వివరించారు. మన దేశపు అంతర్జాతీయ అవసరాలనుబట్టి మన విదేశాంగవిధానం ఏర్పాటైంది.

మన ప్రధానావసరం భారతదేశపు సమైక్యత, సమీకరణమని శ్రీ ఆర్.కె. నెహ్రూ అన్నారు. మన దేశంలో అనేక భాగాలు ఇంకా విదేశీ పరిపాలనలో ఉన్నాయి. అవి విముక్తమయ్యేవరకూ మన విదేశాంగవిధానాభివృద్ధి సంపూర్ణమయినట్లు భావించరాదు అని శ్రీ ఆర్.కె. నెహ్రూ పేర్కొన్నారు.

భారత విదేశాంగవిధానం ఎప్పుడు పరిణామపూరితమయినదని, మొదటి నుండీ మనము శాంతియుత సహజీవన విధానాన్ని కోరుకూడవచ్చునని అయన అన్నారు.

శ్రీ ఆర్. కె. నెహ్రూ అక్టోబర్ 15న బయలుదేరి చైనా వెళ్ళుతారు.

ఈజిప్టు ఉప ప్రధాని పూనా ప్రయాణం

హైదరాబాద్, సెప్టెం 16

ఈజిప్టు డిప్యూటీ ప్రధాని బింగ్ కమాండర్ గమాల్ సాలెం నేడు ప్రత్యేక విమానంలో ఇక్కడినుండి పూనా వెళ్ళిపోయినారు.

నేడు వీరు ప్రస్తుతం మహిళాశాఖాశాల ఆరంభించిన్న సుల్తాన్‌బజారులోని పూర్వపు బ్రిటిష్ రెసిడెన్సీ భవనాన్ని చూచారు. సాలార్ జంగ్ మ్యూజియంను నిర్మల్ చేతివనులు ప్రభుత్వ కుటీర పరిశ్రమల వస్తువిక్రయశాలనుగూడా దర్శించారు.

ప్రభుత్వ హోంకార్యదర్శి ఎన్. నూతనరావు వీరికి హైదరాబాద్‌లో గైడుగా వ్యవహరించారు. (యు-పి-ఐ)

వివాహ వయస్సు

బీహార్ ప్రభుత్వ నియమాలు

పాట్నా, సెప్టెం 16

బీహార్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సర్వీసులో నియమించబడిన ఉద్యోగులు యాకనుండి 23 సంవత్సరాల వయస్సుకు ముందు వివాహం చేసుకోరాదు.

23 సంవత్సరాలకు ముందు వివాహం చేసుకొన్న ఉద్యోగులు వెనుకంకి తొలగించబడుతారు.

ఫల ప్రదర్శనము
అఖిలభారత పారిశ్రామిక సొసైటి వారిచే ఏర్పాటుచేయబడినది.
నేడే సా॥ 4-30 గం॥లకు
డా॥ యమ. చెన్నారెడ్డి,
(వ్యవసాయశాఖ మంత్రి)
చే ప్రారంభింపబడును.
రేపు (ఆదివారము 18-9-55)
ఉ॥ 9-0 గం॥ నుండి మధ్యాహ్నము 12-0 గం॥ — స్త్రీలకు మాత్రమే
సా॥ 2-0 గం॥ నుండి 8-0 గం॥ వరకు — అందరికి
ప్రవేశము ఉచితము.
ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వద్ద.

లలితకళల ప్రభుత్వ కళాశాల

విద్యార్థిసంఘ ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 15

సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ పి. వి. డి. మూర్తి ప్రభుత్వలలిత కళల కళాశాల ఆవరణలో విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ నవశాలిక కళలో వ్యక్తిత్వాన్ని పరిపోషించుకోవాలని విద్యార్థులకనలహా యిచ్చారు.

విద్యార్థిసంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. వి. రాజా సభనుద్దేశించిన సభ్యులకు స్వాగతానికి శ్రీమూర్తి జవాబిస్తూ అదనపుఉద్యోగ బృందాన్ని చేర్చుకొని, కళాశాలను విస్తరింపజేసినపుణ్య పరిశీలనలోఉన్న దన్నారు. ఇక త్వరలో పరిష్కరించ బడుతాయనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. చర్చాచక్రములు, ఎక్స్ కర్షన్లు, ప్రదర్శనాలు, పరిశీలనా పర్యటనలు మున్నగునవి విద్యార్థి ఇతర కళాశాలలపాలలో విద్యార్థులు ఎక్కువ శ్రద్ధ కనబరచాలన్నారు.

ఇంతకుముందు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ విశ్వనాథ్ కు ఖడ్గ శ్రీ మూర్తిని ఆహ్వానిస్తూ నేటివిద్యార్థులు వహించిన పాత్రను వివరించారు.

తరువాత రేడియోవిందు జరిగింది. కుమారి కీర్తి నృత్యం చేసింది. శ్రీ కరుణ్, నంజీవరావు ప్రభృతులు సంగీత కాలక్షేపం చేశారు.

ఓటర్లపై క్రైస్తవ మతాధికార ఒత్తిడి

రాజ్యసభలో శ్రీచాందా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15

విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. వి. చాందా నేడు రాజ్యసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ పుదుచ్చేరి, కడలూరులలోని క్రైస్తవ మతాధికారి కమ్యూనిస్టు అభ్యర్థులకు ఓటువేయరాదని కాథలిక్ ఓటర్లకు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు.

స్థానిక పట్టాలప్రకారం గాని, ఇప్పటికి పుదుచ్చేరికి విస్తరించబడిన భారత పట్టాల ప్రకారముగాని అతడు పేరన్న [illegible] నేనన్నారు.

పార్లమెంటులో ఏ విషయమైన మతసంబంధమైన శక్తిపరంగా డదని ప్రధాని ఈవర్యక్త విచారము తెలిపారని శ్రీచాందా అన్నారు-

ఎలిన్ వాగ్నెర్ ధర్మనంస్థ విద్యార్థి వేతనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16

స్వీడన్‌కు చెందిన ఎలిన్ వాగ్నెర్ ధర్మసంస్థ పోస్టుగ్రాడ్యుయేటు పరిశోధనలు కొనసాగించడానికి 10,000 స్వీడన్ క్రోనుల విద్యార్థి వేతనాన్ని ప్రకటించారు. ఆ విద్యార్థి వేతనము యిద్దరికి కుంటబడవచ్చు.

తల్లిదే సర్వాధికారంగా వున్న తోబాలకుండి, నేటివరకూ, శ్రీమతి సర్వహించిన పాత్రకుగురించి వైజ్ఞానిక పరిశోధనలు సాగించడానికి ఆ విద్యార్థి వేతనం యేర్పాటుచేయబడింది. ఈపరిశోధనలు పురావస్తు శాస్త్రం, మానవ శాస్త్రం, పరిణామ, సాంఘిక శాస్త్రం ఆర్థికశాస్త్రం, న్యాయశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, మొదలయిన విషయాలకు సంబంధించి వుంటాయి. ప్రత్యేక పరిశీలనాలకు యితర వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాయాలి.

"బార్‌బో ఆల్వింగ్‌నతి, పుపుసుండ్‌స్గటన్ 9, స్టాక్‌హోం, స్వీడెన్," దరఖాస్తు ఫారాలు 1956 డిసెంబర్ 31వ తేదీలోగా పైచిరునామాకు పంపాలి.

ఉన్‌లప్

పారిశ్రామిక ఉత్పన్నములు

వీ బెల్టులు

ట్రాన్స్‌మిషన్ బెల్టులు

కన్వేయర్ బెల్టులు

దీర్ఘమైన పొడుగాటి బ్రెయిడెడ్ హోసులు

భారతీయ పరిశ్రమకు సేవచేస్తున్నాయి

DRAK-13A TG

స్టాకిస్టులు:

బాల్లిబాయ్ & కంపెని (హైదరాబాదు) లిమిటెడ్.

రాష్ట్రపతి రోడ్‌సికింద్రాబాద్

సుస్థిర సం॥ నిజ భాద్రపద బ॥ ౧
ది. 10 58 ఉ. ఉత్తర 7-33
సా. వ. 4-10 మొ; 5 48 వరకు.

ఇది భారతీయ మార్గం

చైనాలో, రష్యాలో ఏమైనదీ చూడండి, తెలుసుకోండి. భారత దేశానికి ఒక అస్తిత్వం, సభ్యత, జీవనసరళి వున్నవని మనం గర్విస్తున్నాము. దానికి అనుకూలముగా మనం సమాజములో పరివర్తనం తేవలెను. అటువంటి మార్గం భూదాన యజ్ఞం.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 సెప్టెంబరు 17 శనివారము

పి. ఎస్. పి. చీలికలు

రాజురోజునకు ప్రజా సోషలిస్టుపార్టీ వైఖరి విచిత్రముగ మారుచున్నది. చివరకు యీహాడు ప్రజాసోషలిస్టు పార్టీ పేరుతో రెండు సంస్థలు నడుచుచున్నట్లు వచ్చిన వార్తలు డా॥ రామమనోహర్ లోహియా వర్గమునకు గాని, అటు జాతీయ కార్యవర్గమునకు బలపరచు అధికార పార్టీ వర్గమునకుగాని గౌరవ ప్రతిపాదనము కాజేరదు. ప్రజాస్వామ్య పద్ధతిని నడచు పార్టీలందు అభిప్రాయభేదములు ఏర్పడుటయు సమంజసమే గాని అవి పార్టీ గౌరవ ప్రతిష్ఠలను నాశనము చేయునవి కారాదు. అదియునుకాక కాంగ్రెస్‌కు సమర్థవంతమైన ప్రతిపక్షముగ తయారగునని ఏ పార్టీపై పలువురు ఆశపెట్టుకొని యుండిరో ఆ పార్టీయే ఛిన్నాభిన్నమగు పరిస్థితికి దిగుట విచారకరము. అందునా ఎన్నికలు రాబోవుచున్న సమయమున యిటువంటి చీలికలు ప్రజాసోషలిస్టుపార్టీ భవిష్యత్తును చీకటిమయము కావింపవగలవు. దేశమున ప్రభుత్వపక్షమగు కాంగ్రెస్‌ను వ్యతిరేకించుచూ నిర్మాణ దృష్టితో అవసరమైన యెడల సహకరించుచూ ఉత్తమమైన ప్రతిపక్ష సంప్రదాయమును ఏర్పరచు శక్తిగాని, యుక్తిగాని కమ్యూనిస్టు పార్టీలో లేదు. అందుచేత సక్రమమైన ప్రతిపక్ష స్థానము నాక్రమించ గలిగి దేశమున అభివృద్ధికి రావలసిన ప్రజా సోషలిస్టుపార్టి ద్విధాకరింపబడుట శ్రేయస్కరము కాదని డా॥ లోహియా వర్గము కూడ గ్రహింపవలయును.

జాతీయ కార్యవర్గము డా॥ లోహియాను పార్టీనుండి బహిష్కరించుటలో యిప్పటి ప్రత్యేకస్థితి ఏర్పడినది, డాక్టర్ లోహియాను బహిష్కరించుటకు ముందు క్రమవ్యతిరేకంగా ప్రవర్తించిన మరి కొందరిని బహిష్కరించుటయు జరిగినది గాని వారి సమస్య ఇట్లు అఖిల భారత స్థాయిని పార్టీ విభేదములకు ఆసరా కాలేదు. కాబట్టి ఇప్పటి క్రొత్త పార్టీ యేర్పాటు పూర్తిగా డాక్టర్ లోహియా వ్యక్తి గౌరవమునకు తగిలిన దెబ్బవలన సంభవించుచున్నదేగాని సిద్ధాంత పరమైనది కాదని యెరుంగవచ్చును. సిద్ధాంత పరమైన విభేదాలే యేర్పడినచో తప్పుడు సిద్ధాంతములపై ఆధారపడినదుచుపార్టి పేరుతోనే వ్యవహరించుటకు ఎట్లు మనసొప్పుచున్నది? కావున వ్యక్తిగత భేదాభిప్రాయములతో వర్గములు యేర్పరచుకొని అఖిల భారత స్థాయిని ఒక ప్రజాస్వామ్య సంస్థనే చీలదీయుట డాక్టర్ లోహియా వర్గమునకు తెలుసుకొనుట అవసరమైయుండెడిది. క్రొత్తపార్టిని యేర్పాటు చేయాలని నిర్ధారించుకొనియుడా॥ లోహియావర్గము ప్రస్తుత ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా నిచ్చుటలేదు. అంతియేకాక ప్రజాసోషలిస్టు పార్టీ పేరుతోనే మరొక కార్యాలయమునునిర్వహించుచున్నారట. దీనివలన కూడ వారి అభిప్రాయ భేదములు సిద్ధాంత విషయకమైనవి కావని తెలుచున్నది. సిద్ధాంతభేదములే యేర్పడినచో తప్పుడు సిద్ధాంతములపై ఆధారపడినదుచుపార్టి పేరుతోనే వ్యవహరించుటకు ఎట్లు మనసొప్పుచున్నది? కావున వ్యక్తిగత భేదాభిప్రాయములతో వర్గముల యేర్పరచుకొని అఖిల భారత స్థాయిని ఒక ప్రజాస్వామ్య సంస్థనే చీలదీయుట డాక్టర్ లోహియా వర్గమునకు తెలుసుకొనుట తప్పు పేరుమార్గము లేకట్లు తోచుచున్నది. సిద్ధాంత పరమైన విభేదాలు ఉన్నవారు ఈ విధముగా తమకు ఇష్టములేని సిద్ధాంతములుగల పార్టీ గౌరవ ప్రతిష్ఠలను వాడుకొని తమను తాము బలపరచుకొన ప్రయత్నించుట ఏపాటి గౌరవ ప్రదము?

ఒక్క వ్యక్తి పేరుతో మొత్తము పార్టి చీలిపోవుట కూడదు; నిజమైనసిద్ధాంత విభేదము లేయున్నచో జాతీయ కార్యవరమును బలపరుస్తున్న అధికారప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తలు కోరుచున్నట్లు తక్షణమే బహిరంగంగా డా॥ లోహియా వర్గము రాజీనామా లిచ్చి స్వతంత్ర ప్రతిపత్తితో పార్టిని ప్రచారము చేసుకొనుట సరియైన మార్గము. అట్లు కాక పార్టీలో ఉండియే పార్టికి వెన్నుపోటు పొడుచుట 'సిద్ధాంత వాదుల' ప్రవర్తన కారాదు.

ఆంధ్రరాష్ట్రంలో లంకభూములు

అర్హులకిచ్చేవిధానాన్ని కొనసాగించాలని మంత్రివర్గ నిర్ణయం

కర్నూలు, సెప్టెంబర్ 16

ఆంధ్రమంత్రివర్గం నిన్న సమావేశమైనప్పుడు కార్మికసహకారసంఘాలకు సరియైన సలహాలపై లంక భూములను అర్హులకు యిచ్చే ప్రస్తుత విధానాన్ని కొనసాగించవలసినదని నిర్ణయించినది.

లంకల ప్రత్యేకాధికారంలోనూ కూడా వంకు భూమిని వేలంపేయడానికి కేటాయించి మిగిలినదానినే పై విధంగా అర్హులకు యివ్వాలని మంత్రి వర్గం నిర్ణయించినది-

వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఉద్యోగుల ఎస్టేట్స్ భూముల పట్టాకి ఒకసవరణను ప్రవేశపెడుతూ "ఇనాం" పదాన్ని నిర్వచించాలని మంత్రివర్గం నిర్ణయించినది.

ఆంధ్ర మంత్రివర్గం నేడు జిల్లా బోర్డులవిధానాన్ని పునర్నిర్మించే విషయమై ఉపసంఘ సిఫార్సులపై అనుక్రమంగా చర్చ జరిపింది. ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈవిషయమై ఆంధ్ర మంత్రి వర్గం అంతిమ నిర్ణయం చేసేముందు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ, ఐక్య కాంగ్రెసుపార్టీల అభిప్రాయాలు సేకరించబడునని తెలుస్తున్నది. ఈ మాసాంతంలో సమావేశమైనప్పుడుమంత్రివర్గం ఈవిషయమై నిర్ణయం గైకొంటుంది.

ప్రభుత్వం జిల్లాబోర్డుల పునర్నిర్మాణంపై ఒకనిర్ణయాన్ని గైకొన్నతర్వాత బోర్డుల పునర్నిర్మాణంపై ఒక బిల్లు రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టబడుతుంది.

పుటలనుబట్టి పత్రికల ధర

ప్రభుత్వ నిర్ణయానికి శ్రీ భక్తవత్సలం

పూనా, సెప్టెంబర్ 16

ప్రెస్ కమీషన్ సిఫార్సు చేసినట్లు పుటలనుబట్టి పత్రికల వెలను నిర్ణయించడానికి భారత ప్రభుత్వం ఆమోదించినందుకు హర్షంవెలిబుచ్చుతూ ప్రెస్ కమీషన్ సభ్యుడు భారత భాషా పత్రికల సంఘ అధ్యక్షుడుఅయిన శ్రీ ఎ-ఆర్- భట్ ఒక ప్రకటనచేశారు-

ఈ పుటల- వెల నిబంధనను అధికం చేయడంవల్ల కాలానికి అనులూరిపోయాడాలని, అప్పుడే ఫలితాలు కలుగగలవని ఆయన ప్రభుత్వాన్ని కోరారు-

వార్తా పత్రిక అన్నుకపుపరస్యూస్ ప్రింట్ కాగితపుధర, ముద్రణ, కంపోజింగ్ చార్జీలు, డిస్ట్రిబ్యూషన్‌ఖర్చులు, కమీషన్ ఉత్పత్తి, ఖర్చులను హేతుదీసే విధంగా పుటల్నిబట్టి ధర నిర్ణయించబడాలని ఆయనన్నారు.

చిన్న వార్తా పత్రికల విషయాన్ని ప్రస్తావించి వార్తా సంస్థల దందాలు సర్క్యులేషన్లనుబట్టి రూపొందిస్తేనే ఈ పుటల- ధర నిబంధన బాటికి తోడ్పడుతుందన్నారు-

ప్రెస్ కమీషన్ వర్కింగ్ జర్నలిస్టులకు కనీస వేతనాలను నిర్ణయించే సమయంలో చిన్న పత్రికలు- ముఖ్యంగా దేశభాషా పత్రికలకు యిబ్బంది కల్గుతుందనే విషయాన్ని ఆలోచించినదని ఆయనన్నారు.

ఆంధ్రలో భూదానం

ఇప్పటికి 30 వేల ఎకరాల సేకరణ

కర్నూలు- సెప్టెం 15

భూదాన ఉద్యమంలో ఇంతవరకు ఆంధ్రరాష్ట్రంలో 30,000 ఎకరాల భూమి సేకరించబడింది, మొత్తం ఒకలక్ష ఎకరాలను సేకరించవలసివుంది-

శ్రీకాకుళం జిల్లా రాష్ట్రంలోని అన్నిజిల్లాలకంటె ఎక్కువ- 10,000 ఎకరాలను- విరాళమిచ్చినదని రాష్ట్ర సమితి నిర్వాహకుడు శ్రీ ఆర్-కె-రాయలింగారెడ్డిగారు నేడు తెలిపారు.

రాష్ట్రంలోని మొత్తం భూమి 405 లక్షల ఎకరాలలో సగముకంటె తక్కువ పేసేద్యం చేయబడుతున్నది- వ్యవసాయదారులలో అధిక సంఖ్యాకులు భూములు లేనివారు-

ఆచార్య వినోబాభావే అక్టోబరు 1 తేదీన ఆంధ్రరాష్ట్రి పర్యటనను ప్రారంభించే నాటికి లక్ష ఎకరాలను సేకరించడానికి కృషి జరుగుచున్నదని ఆయనన్నారు-

తుంగభద్ర ఎగువ కాల్వ

నిర్మాణం త్వరలో ప్రారంభమగునని ఆంధ్ర ఉపముఖ్యమంత్రి

కర్నూలు, సెప్టెం 15

ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణపు పనిని రాష్ట్రపతి ఎవరూ ఆపలేరని అన్నారు. కేంద్రంకూడ దీనికి ఆమోదించినది. తగిన డబ్బు కేటాయించబడింది. కేంద్రప్రభుత్వం లాంఛన ప్రాయంగా అనుమతించిన వెంటనే ఈ ప్రణాళికపై పని ప్రారంభ మౌతుంది.

నీటి పంపిణీ విషయమై ఆంధ్ర, మైసూరులమధ్య ఏమైనా స్వల్ప అంశాలపై వివాదాలువస్తే వాటిని తేలిగ్గా పరిష్కరించుకొన వచ్చునని ఆయనన్నారు.

నందికొండ ప్రాజెక్టు విషయం ప్రస్తావించి ఈ ప్రణాళికతో సంబంధించియున్న ఆంధ్ర హైదరాబాదు రాష్ట్రాలమధ్య ఎట్టి విభేదాలూలేవని సాధ్యమైనంత తొందరలో దానిని నిర్మించాలని ఆశపడుతున్నవని అన్నారు. నందికొండ బోర్డుకు ఒక నిర్వాహకునిని నియమించే భారము యిచ్చుకు కేంద్రానిది. హైదరాబాదు, ఆంధ్ర ప్రభుత్వాలు ఈ విషయమై తమ అభిప్రాయాలను ప్రకటించి తమతమ ప్రతినిధుల్ని నామినేట్ చేసినవి.

రాష్ట్రంలో చెరువులు, ఆయకట్టు

అసెంబ్లీలో వివరణ

హైదరాబాద్, సెప్టెం 16

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయములో నిన్న పి.డబ్ల్యూ.డి. శాఖా మంత్రి డా॥ మేల్కోటే వరంగల్ జిల్లాలో 4358 చెరువులున్నాయనీ వాటి క్రింద 220765 ఎకరాలు సాగవుతున్నాయనీ తెలిపారు. ఇలాగే వివిధ జిల్లాల వివరాల నాయన వివరించారు:

కర్నూలు: చెరువులు 1702, ఆయకట్టు 74185; నల్గొండ: 3954 చెరువులు, 125160 ఆయకట్టు; కరీంనగర్: 6994 చెరువులు, 269554 ఆయకట్టు; ఆదిలాబాద్: 1203 చెరువులు, 43464 ఆయకట్టు; నిజామాబాద్: 1715 చెరువులు, 124570 ఆయకట్టు; మెదక్: 5 చెరువులు, 803 ఆయకట్టు; వీడ్: 6 చెరువులు, 5020 ఆయకట్టు; పర్భణీ: 11 చెరువులు, 778 ఆయకట్టు; ఉస్మానాబాద్: 3 చెరువులు, 732 ఆయకట్టు; నాందేడ్: 406 చెరువులు, 10623 ఆయకట్టు; మహబూబ్‌నగర్: 3884 చెరువులు, 153626 ఆయకట్టు; మెదక్: 6546 చెరువులు, 518421 ఆయకట్టు; హైదరాబాద్: 803 చెరువులు, 37030 ఆయకట్టు; నల్గొండ 590 చెరువులు, 32038 ఆయకట్టు; విదర్ 163 చెరువులు, 7078 ఆయకట్టు; రాయచూర్, 1078 చెరువులు, 43407 ఆయకట్టు.

శాలూకా వారీగా 1952 నుండి 1955 వరకు రక్షితకాలువల్ల సంఖ్య: నల్గొండ 2124, మిర్యాలగూడా 13002, మహబూబ్‌నగర్ 4913, దేవరకొండ 19202, భోనగిరి 478, రామన్నపేట 524, సూర్యాపేట 2385.

శ్రీవినాయక మహోత్సవము

హైదరాబాదు, సెప్టెం 16

సెప్టెంబరు 19,20,21 తేదీ (సోమ మంగళ, బుధవారము)ల్లో వేదాక్త వర్ధిని సంస్కృత కళాశాల విద్యార్థి సంఘపక్షమున శ్రీ వినాయక జయంత్యుత్సవము పక్షియు అసుర భారతీ వార్షికోత్సవము జరుపబడును.

ప్రతిదినము ఉదయము, సాయంకాలము శ్రీవినాయకారాధన, అర్చనలు జరుగును సాహిత్య సమావేశము 19-9-55 సా॥ 5 గంటలకు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డిగారి అధ్యక్షతనజరుగును.

శ్రీ న. నృసింహ భార్యులుగారు (శిరోమణి) శ్రీ పరాయణం కృష్ణమూర్తి శాస్త్రిగారు (విద్యాప్రవీణ) ఉపన్యసించుదురు. 20 వ తేదీ సభకు శ్రీ కపిల కాశీపతిగారు అధ్యక్షత వహించుదురు. శ్రీ దాశరథి, శ్రీ పుదాచార్య రఘునాథ చక్రవర్తిగార్లుఉపన్యసించుదురు. 21 వ జరుగు కవి సమ్మేళనమునకు శ్రీ పల్లా దుర్గయ్యగారు అధ్యక్షత వహించుదురు. శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారుపన్యసించుదురు. దాశరథి ఆచార్య రఘునాథచక్రవర్తి, అడ్లూరి అయోధ్యరామయ్య ఇంకా కొందరుకవులు పాల్గొందురు.

రాష్ట్ర ఎన్నికల కమిటీ

ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలని శ్రీ హెడా విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెం 16

హైదరాబాదు ప్రదేశ్ ఎన్నికల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ఆవశ్యకతను పార్లమెంటులోని రాష్ట్ర ఎం.పి. ల కమిటీ కన్వీనర్ శ్రీ హెచ్.సి.హెడా ఒకప్రకటనలో ప్రస్తావించారు.

ఎన్నికల కమిటీకి పోటీఉంటే విరమింపబడేందుకు, కాంగ్రెసుఎన్నిక జరిగేందుకు ప్రయత్నాలుసాగించే నిమిత్తం సెప్టెంబర్ 22న హైదరాబాదు ఎం.పి. ల వర్గమొకటి హైదరాబాదులో సమావేశమైనది. ఇటువంటి ప్రయత్నానికి హైదరాబాదులో వాతావరణం అనుకూలంగాఉందని కూడా శ్రీ హెడా అభిప్రాయంవెల్లడించారు.

ఇదివరలో ఎన్నికలకమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగాలని డెలిగేట్లకు విజ్ఞప్తిచేస్తూ రాష్ట్ర ఎం.పి. ల కమిటీ విజ్ఞప్తిచేసిఉంది కూడా.

(ఎ-ఎన్-ఎస్)

చాదర్‌ఘాట్ హైస్కూలు తెలుగు సారస్వత సమితి

హైదరాబాద్, సెప్టెం 16

చాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాల తెలుగు సారస్వత సమితి ప్రారంభోత్సవము 13వ తేదీన విద్యాశాఖ ఉపమంత్రిణి శ్రీమతి సంగం లక్ష్మీబాయిగారి యధ్యక్షతన జరిగినది. సమావేశం యం. రఘురామాచార్యుల ప్రార్థనతో ప్రారంభింపబడెను. గత సంవత్సర కార్యవర్గ సభ్యులు పుష్పమాలలతో సత్కరింపబడిరి. పాఠశాలాధ్యక్షులను శ్రీ జి.ఆర్. కుర్కి స్వాగతోపన్యాసమిచ్చిరి. శ్రీ పెరవలి లింగయ్యశాస్త్రిగారు తెలుగులో చాదరఘాట్ హైస్కూల్సు ఆనాదినుండిసంస్కృతప్రదేశమంతా పుట్టినిల్లనియు, అందరు విద్యనభ్యసించిన విద్యాధిక్షేత్రంలో ఉన్నత స్థానములలోనున్నవని చెప్పవచ్చుననియు సుస్వాగతమువలికిరి. శ్రీమతి త్యాగం ప్రద్రనాథ్ గత సంవత్సర నివేదికను చదివిరి. సమర్థులగు సుశాస్త్రాధ్యాయులవర్యేశ్వరులతో మీ సారస్వత సమితి యిట్లోక సుగుణ సంఘసారస్వత సేవదేయాలనియధ్యక్షురాలు సూచించిరి. ప్రస్తుత ఉపాధ్యక్షులు తుక్కుల రామచంద్రారెడ్డి ఈ సంవత్సరముకూడా పెద్దల సహాయ సహకారములచే విజయవంతములగు కార్యక్రమముల నేర్పరచి సారస్వత సమితికి కీర్తి ప్రతిష్ఠలను యినుమడింపజేసుకునిరి. పిమ్మట, ఆంధ్రపితామహులు తద్దినరాజు శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు, కుమారి కాంతుల సందేశమిరి. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రోపన్యాసకులు శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు తెలుగు భాషా ప్రాశస్త్యమును లెస్సదనమును గూర్చి గంభీరోపన్యాసము నిచ్చిరి. మహబూబు కాలేజి ఆంధ్రోపన్యాసకులు శ్రీసి. నారాయణరెడ్డిగారు కావ్యగాన మొనర్చిరి. ఈ యుత్సవమునకు నగరములోని విద్యాధికులు, కళాశాలాచార్యులు, ప్రధానోపాధ్యాయులు, పండితులు, కవులు విచ్చేసి యలరిరి. కార్యదర్శి జాతీయగీతము అల్పాహారవిందుతో కార్యక్రమము ముగిసెను.

ఆంధ్రప్రభుత్వ సహాయ కార్యదర్శులు

కర్నూలు, సెప్టెం 15

ఆంధ్రప్రభుత్వ కార్యదర్శులనమా వేశం నిన్న సెక్రటేరియట్‌లో చీఫ్ సెక్రటరీ శ్రీ పి- పుల్లారెడ్డి అధ్యక్షతలో జరిగింది-

ప్రొమోషన్ మున్నగునవాటికై విభిధశాఖల అసిస్టెంట్ కార్యదర్శుల్ని ఒకే యూనిట్‌గా పరిగణించేయాలని ఈసమావేశంలో నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది.

రోడ్ రవాణాకు సంబంధించిన భారాన్ని జిల్లాకలక్టర్లకు తగ్గించాలనే సూచనకోసమే అనేక పరిశీలనానుకూల్యాన్ని ఈసమావేశం చర్చించినది.

గాంధీజీ కాంస్యవిగ్రహం

ఇందోర్, సెప్టెం 16

ఇందోర్ రైల్వేస్టేషనవద్ద 11 అడుగుల స్తంభంమీద 8 అడుగులఎత్తుగల గాంధీజీ కంచువిగ్రహం ప్రతిష్ఠింపబడినది. ఇందోర్ మున్సిపాలిటీ నిర్ణయించింది- నవంబరు 15 నాటికి యీకార్యక్రమం పూర్తవుతుంది-

ద్వితీయ ప్రణాళికలో వరద నిరోధ పథకం

రు. 117 ఖర్చుతో రూపొందించబడే వైనం

న్యూఢిల్లీ, సెప్టెం 16

రు. 117 కోట్ల ఖర్చు. అంచనా వేయబడిన వరదల నిరోధ ప్రణాళికలను ద్వితీయపంచవర్ష ప్రణాళికలో చేర్చడం జరుగుతుంది. అయితే ప్లానింగు కమిషన్‌వారు దీనిపై ఇరిగేషన్, పవర్ మంత్రాంగం చేసిన సూచనల్ని ఆమోదించ వలసి వుంది-

ఈ మొత్తములో అధిక భాగము రు. 31 కోట్లు బీహార్‌కు కేటాయించబడినవి- ఇక్కడ కోసీనది ప్రధానవరదల రక్షణకృషికే రు- 9 కోట్ల ఖర్చు కావచ్చును,

ఉత్తరప్రదేశ్‌కు రు- 27 కోట్లనిలువరదల ప్రణాళికలు కేటాయించ బడినవి. నిరంతర వరద సమస్యగల అస్సాం రు- 17.86 కోట్లు కేటాయించ బడినవి-

జమ్ము, కాశ్మీర్‌కు రు-2-5 కోట్లు కేటాయింపబడినవి- ఈ ప్రణాళికలో సంకల్పించబడిన వివిధ వరద నిరోధ కార్యక్రమాలు యివి:1-ఎక్కడయితే నష్టసంభవించిందో అక్కడికి వరదనీటిని తరలించడం, 2. ప్రస్తుత కాలువలకు త్రవ్వి జాతి ఉపయోగపెట్టించడం, 3. సాధ్యమైన చోట్ల వరదనీటికి భూభాగాలు మునిగిపోయే ప్రమాదం గల చోట్ల గట్టులు నిర్మించడము 4. భూసార వినాశాన్ని నిరోధించడానికి స్థానికంగా కొన్నివనులు, వరదల ఉధృతిని తగ్గించడానికి నిజవ్వాయిర్ల నిర్మాణం-

ఆర్. టి. డి. బస్సుల్లో టిఫిన్ బాక్సుల చేరవేత

గుల్బర్గాలో చదువుతున్న విద్యార్థులకై సౌకర్యం

గుల్బర్గా, సెప్టెం 16

కొడ్డు ట్రాన్స్‌పోర్టు బస్సుల్లో కొద్దిపాటి రేట్లకు చుట్టుపట్టల గ్రామములనుండి విద్యార్థులకోసం టిఫిన్ బాక్సులను గుల్బర్గా చేరవేయడానికి నిశ్చయించబడింది.

గుల్బర్గాలో చదువుకుంటున్న విద్యార్థులు మధ్యాహ్నము భోజనాలకు హాస్టళ్లకలు వడవలసివస్తున్నది అందువల్ల ప్రభుత్వానికి కలిదండ్రులు కావించిన విజ్ఞప్తులు నలువరించి ఆర్-టి-డి- వారు మామూలు రూటులో కొన్నిప్రదేశాలనుండి టిఫిన్ బాక్సులను కొద్దిరేటుపై విద్యార్థులకందజేయడానికి విన్నాట్లుతెలిపారు-

ఈ విన్నాటు విద్యార్థులకు హర్షదాయకమయినది. (యు- పి-ఐ)

ఎద్దుకు జైలుశిక్ష!

మెజిస్ట్రేటు ఉత్తర్వును అమలుజరుపడానికి జైలు అధికారుల నిరాకరణ

లక్నో, సెప్టెం 13

యజమానిపట్ల "కోపగించుకోబోతు"గా వున్న పోరంపై ఒక ఎద్దును జైలులో పెట్టడానికి ఉత్తర్వుచేయబడింది.

ఈ సంఘటన ఇటాలో జరిగింది. కాని జైలు అధికారులు ఆ ఎద్దును జైలులో ఉంచాలనే మేజిస్ట్రేటు ఉత్తర్వును నిరాకరించారు.

మేజిస్ట్రేటుకు జంతువులపై ఎట్టి న్యాయాధికారం లేదని, దానికై జైలులో నిర్బంధించరాదని పేర్కొంటూ సోంశాఖ కార్యదర్శి ఒక సర్క్యులర్‌ను జారీచేశారు.

నిన్న (యు- పి- శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయమై ప్రస్తావన వచ్చినప్పుడు ఉపమంత్రి శ్రీ ముజఫర్ హుసేన్ ఈ విషయాన్ని వెల్లడించారు.

విశాఖపట్నం నౌకాశ్రయం

విశాఖపట్నం, సెప్టెం 16

విశాఖపట్నం నౌకాశ్రయాన్ని రవాణా సంక్రాంతుకు మేజిమెంటుకు తీసుకొని రావాలనే సూచనను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది-

లేఖావళి

కేంద్ర ప్రభుత్వము ఆయుర్వేదము

ఆర్యా!

భారతప్రభుత్వము ఆయుర్వేదాభివృద్ధికై యింతవరకు నిర్దిష్టకార్యములు తీసుకొన్నట్లు తెలియదు. ప్రభుపంచవర్ష ప్రణాళిక యందు కూడా ఎటువంటి కార్యములు తీసుకోబడలేదు. ద్వితీయపంచవర్ష ప్రణాళిక యందైన విషయమైనా చేయగలరను ఆశయులేదు.

పైగా కేంద్రఆరోగ్యశాఖామంత్రిణి శ్రీయుత అనంగపు వలు కలిగిన కేవలం ఆయుర్వేదజ్ఞులకు మూలకులుగా తగులుచున్నదే గాని వారి యాదార్యము పైనను కెల్లడించుటలేదు.

ఆయుర్వేదకళాశాలలు నుండి గాక భారతీయాంతరాత్మను సంస్కృతిని గ్రహించుటవలననే సుకరుగా ఆయుర్వేదమును తెలుసుకోగలుగుచుము..

ప్రజారోగ్య సంరక్షణమునకై తమ శ్రద్ధవహించినగాని ఏవాతి విదేశము అభ్యున్నతి కొందకూడదు. ప్రజాసామాన్యము ఆరోగ్యసంరక్షణకై భారతజాతీయకళ చిహ్నమగు ఆయుర్వేద వైద్యశాస్త్రమును పునరుద్ధరించుటయే ప్రభుతకర్తవ్యముగా భావించి కేంద్ర రాష్ట్రప్రభుత్వములవారు ఆయుర్వేదోద్ధరణకై ప్రజారోగ్య సంరక్షణకై సత్వరచర్య తీసుకొనుటయే ఆయుర్వేదము దేశప్రజలకు సులువుగా లభించి ప్రజలు మన్నలను పొందగలదు-

ఇట్లు

డాక్టర్ డి. హనుమంతరావు

నిజాంబాద్ | 15-9-1955

నందికొండ ప్రాజెక్టు

నాన్‌ముల్కీలకు ప్రశ్నే లేదని డా॥ మేల్కోటే

హైదరాబాద్, సెప్టెం 16

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో నిన్న రాష్ట్ర పి-డబ్ల్యు-డి మంత్రి డా॥ మేల్కోటే నందికొండప్రాజెక్టుకింద నన్ ఓవర్సీర్లు, సూపర్వయిజర్ల ఉద్యోగాలకు ముల్కీలకు బదులు నాన్‌ముల్కీలను నియమిస్తున్నారన్న ఆరోపణను ఖండించారు.

మూడవగ్రేడ్ క్లర్కులకు తరాకిలా చేయడంలో ప్రాంతాన్ని, స్థానికతను దృష్టిలో ఉంచుకొని జనాభాలను ఎట్టి సర్క్యులర్ కూడా ఇవ్వబడలేదని ఆయన అన్నారు.

దర్భాంగావరదలలో 30 మంది మృతి

జిల్లాఅంతటా విపరీతనష్టం

ముజఫర్‌పూర్, సెప్టెం 16

ఇక్కడ అంతటాటు గానున్న అధికారనివేదిక ప్రకారం తూనంవర్షం దర్భాంగజిల్లాలో వరదలు 30 మంది మానవప్రాణాల్ని బలిగొన్నదని తెలుస్తున్నది. రహదారులు, ప్రభుత్వం, ప్రైవేటు ఆస్తులకు రు. 600,000 నష్టం పశ్చిమలకు, రు. 1,00,000 కట్టలకు రు. 2,25000 వంతెనలకు రు. 1,00,000 నష్టంగం భవించినట్లు తెలుస్తున్నదిం రు. 13,59,52,760 విలువగల 10,28 234 ఎకరాలలోనంతు నష్టమైనది-

ప్రభుత్వంఇంతవరకు వరద ప్రాంతాలకైతులకు రు. 1,81, 960 విలువైన అన్నములను యింతవరకు యిచ్చినది-

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

ఆదివారం, సెప్టెంబర్ 18

ఉ॥ 6-50 *సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ వివరణ 7-00 శ్రీ. వా, 7-15 సంగీతపాఠం 7-30 గీతావళి 7-45 సరళసంగీత్ (ఎం భ), 8-00 అం. వా, 8-15 హిం. వా, 8-30 గాత్రసంగీతం 8-55 ప్రకటనలు వేదిక (పంచవర్ష ప్రణాళిక) హిందీ 9-00 ఆహోబిలస్వామి- పిల్లల కార్యక్రమము 9-45 బాలవినోదం మధుర్గుప్రదర్శనం ప్రశ్నావళి జన రాజ్యాంగము: న్యాయనిర్వహణశాఖ ప్రసంగము ఉత్తరాల నంచి పిల్లలగోష్ఠి 10-30* శ్రీసారస్వతమూర్తి-

మ॥ 12-30 *ఆకాశవాణి (ఎ.భ) 12-50 మ. వా, 1-00 గాత్రసంగీతం 1-30 గీతమంజరి (భ) 1-50 శ్రీ.వా, 2-00 *ప్రసారసమాప్తి:

సా॥ 5-30 *గాత్రసంగీతం 6-00 మధురాటీలో కార్యక్రమం (పిల్లలకు) 6-30 గీతాంధ్ర (భ), 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ కార్యపద్ధతులు 7.00 శ్రీ.వా, 7-15 గ్రామసీమ సమాచారముద్వారా: వ్యవసాయము ప్రసంగము జిల్లాకీర్తి వార్తలు, అభిప్రాయాలు 7-45 క.వా, 8-00 వేమన చదువుకొన్న తోలులలో ప్రసంగము కాళోజీ రామేశ్వరరావు 8-15 అప్పులపాలి అంకయ్య 9-00 అం.వా 9-15 ఉ.వా, 9-30 రసమంజరి (శ్రీ రామనుండి రిలే) 9-45 ఉప్పులపాలి అంకయ్య 10-30 *ప్రసారసమాప్తి.

స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచన

సంపాదకుల సంఘగడువు పొడిగించబడదని వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్15

విద్యామంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ॥ ఎం-ఎం- దాసు వేదులోకసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ భారతస్వాతంత్ర్యోద్యమచరిత్ర రచన సంపాదకవర్గ పదవీకాలాన్ని పొడిగించరాదని ప్రభుత్వం నిర్ణయించినదని ప్రకటించారు.

ఇప్పుడు చరిత్ర రచన ప్రారంభమవుతుందాఅని ప్రశ్నించగా అవునని డా॥ దాస్ అన్నారు.

సంపాదకుల సంఘానికి నిర్దేశించబడిన పనులలో చరిత్రరచన కూడ చేరివున్నదని ఆయనన్నారు. ఈసంఘానికి మూడేండ్లసమయం, నిర్ణీతపెంత్రం కేటాయించబడినట్లు ఆయన తెలిపారు- కాని సంఘం చేయవలసిన పని చాలా ఎక్కువ వుండటంవలన ఈపనిని పూర్తిచేయడానికి ఎక్కువసమయం డబ్బు కావాలని కోరడం జరిగింది- ప్రభుత్వం ఈ అభిప్రాయాన్ని అంగీకరించలేదు. దేశంలోని విలువైన సమాచారం ఇంతకుముందే సేకరించబడిందని మిగిలిన ఈసంవత్సరాంతంలోగా సేకరించబడగలదని ప్రభుత్వం భావిస్తున్నది.

ఉత్తరాఫ్రికా సమస్య

న్యూయార్క్, సెప్టెం 16

ప్రస్తుతానికి ఉత్తరాఫ్రికా సమస్యను భద్రతా సమితి ముందుకు తేకుండా ఉండుటకు అరబ్ ఆసియా రాజ్యాలు నిశ్చయించినవి.

(యు-పి-ఐ-)

గోవాలోనిసీగ్రో సైనికులలో అసంతృప్తి?

బెల్గాం, సెప్టెం 16

గోవాలో పోర్చుగీసులు ఉంచిన సీగ్రో సైనికులలో అసంతృప్తి పెరిగిపోతున్నదని ఇక్కడికివార్తలు చేరుతున్నాయి, పెక్కు సంవత్సరాలనుండి గోవాలోఉంటున్న సీగ్రోసైనికులు ఇప్పుడు గోవన్‌ల నాంధి కాలపు అర్థం చేసుకొనివారివట్లు తమసామాజభూతిని ప్రకటిస్తున్నారు. వీరుగోవన్‌లనుసీగ్రోలను పోర్చుగీసువారు ఒకేవిధంగా చూడిస్తున్నారని గమనించారు. పోర్చుగీసు పాలనపట్లవీరు వైముఖ్యాన్ని కనబరుస్తున్నారు- సెప్టెంబర్ 7వ తేదీన మార్‌గోవాలోని పోర్చుగీస్ సైనికస్థావరంలో యూరోపియన్లు సీగ్రోల మధ్య కొట్లాట జరిగిందనీ సీగ్రోలను యూరోపియన్లుకొట్టారు- భారతసత్యాగ్రహులపై కాల్పులు జరపడాన్ని సీగ్రోలు అసహ్యించు కొన్నారని సీగ్రోలపట్ల పోర్చుగీసులకు విశ్వాసం తగ్గిపోయినదని తెలుస్తున్నది-

(యు-పి-ఐ)

హిందీప్రచారం

శ్రీ వత్వాసా అభిప్రాయం

బొంబాయి, సెప్టెం 16

హిందీ రాష్ట్రభాషగా నిర్ణయించబడినతర్వాత ఆ భాషను దైనందినజీవన యోగంలోనికితెగాదానికి కేంద్రం రాష్ట్రప్రభుత్వము కొన్ని చర్యలే తీసుకున్నాయని మధ్యప్రదేశ్ మాజీ గవర్నరు శ్రీ మంగళదాస్ వత్వా నిన్న బొంబాయి రాష్ట్రభాషా ప్రచారసభాధ్యక్షస్థాన విన్యాసైన హిందీ విశేషోత్సవసభలో మాట్లాడుతూ అన్నారు.

ఎ. ఐ. సి. సి. కూడా తన సారస్వతాన్ని ఇంగ్లీషులోనే ముద్రిస్తూ హిందీప్రచారానికి తనచర్యలు తీసుకోడంలేదని ఆయన విమర్శించారు.

పైగా హిందీనిసేర్వడానికి సాధారణంగా ప్రజల్లో ఒకరకం నిర్లక్ష్యం ప్రబలిందనికూడా ఆయన పేర్కొన్నారు.

కాశ్మీర్ సందర్శకులకు కార్డులు

జారీచేయడానికి నిర్ణయం

శ్రీనగర్, సెప్టెం 16

కాశ్మీర్‌కు వచ్చే ప్రయాణీకులకు యికముందు ప్రయాణీకుల గుర్తింపు కార్డులు యివ్వబడతాయి- కాశ్మీరులో సంతర్శకులకు సౌఖ్యంగావుండేటట్లు చేయడానికిగాను ఈకార్డుల్ని స్టేట్‌టూరిస్టుశాఖ జారీచేస్తుంది. ఈ కార్డులుగలవారికి అన్నివిధాల సహకారాన్ని యివ్వాల్సిందిగా ప్రభుత్వ శాఖలన్నీ కోరబడినవి- దీనితో సహకరించి తనకృషిని జయప్రదం చేయవలసిందిగా ప్రభుత్వం వివిధప్రజాసంస్థల్ని కోరింది-

నకిలీ గ్రహాలు

భూమికైన 800 మైళ్ళకు వెళ్ళి వివిధ వలయాలలో తిరుగుతాయట

వాషింగ్టన్, సెప్టెం 16

అమెరికాకుంది వదలబడే నకిలీ గ్రహాలు భూమికైన 800 మైళ్ళకుపైన 800 మైళ్ళకు లోపున ఎగురుతూ భూమిని దుట్టగలవని ఇదివరలో ప్రకటించబడింది. కాని, ఈ గ్రహాలు 800 మైళ్ళవరకు వెళ్ళవచ్చునని జాజీవియమై పనిచేస్తున్న ఒక శాస్త్రవేత్త చెబుతున్నారు. ఇవి వేర్వేరు సమయాలలో గంటకు 19,000 మైళ్ళ వేగంతో వేర్వేరువలయాలలో భూమి దుట్టూ తిరుగుతాయి.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘులు గారి చంద్రయ్య దుకాణం సిద్దంబర్ బజారు- హైద, టెలిఫోన్ నెం. 4690

హైదరాబాద్, సెప్టెంబర్ 16

బంగారము-	(మూస) 1తు॥	94-12-0
అశోక చిహ్న		95-0-0
నవరసు-		62-0-0
వెండి-	100 తు॥కు	163-8-0
చిల్లర	1 తు॥	1-10-0

సికింద్రాబాదు గుమాస్తాల సంఘం

ప్రధానకార్యదర్శి విజ్ఞప్తి

సికింద్రాబాదు, సెప్టెం 16

సికింద్రాబాదు గుమాస్తాల సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ కంకర్ల వెంకయ్యగారు ఇలా విజ్ఞప్తి చేస్తున్నారు.

మనసంఘాన్ని స్థాపించుకొని మూడు పదునాలుగు సంవత్సరాలు కావచ్చింది. ఎన్నో ఒక్కపోరాటాలు జరిపి రాష్ట్రమంత్రులు గుమాస్తాల ప్రతినిధులను సమీకరించి ఐక్యఆందోళనజరిపినతర్వాతనే, మనకోసం గుమాస్తాల ఖానూను (షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంటు యాక్టు)ను ప్రభుత్వం తయారుచేసి అసెంబ్లీలోకి తీసుకరాక తప్పింది కాదు. ఈవిషయములో సికింద్రాబాదు గుమాస్తాల సంఘం అగ్రపాత్ర వహించినందులకు మనమంతా గర్వపడాలి.

వారము పెలవులు పండుగల సెలవులు, కాజువల్ గ్రాట్యుటీ (పరిహారం) మరికొన్ని యితరసౌకర్యాలు మనకేకూర్చుకున్నాం. అయినా ఖానూను మొత్తంగా చూస్తే యజమానులకే అధికారాలుయెక్కువగా ఉన్నాయి. బొంబాయి, మద్రాసు మొదలగు రాష్ట్రాలలో మనతోటిగుమాస్తా సోదరులు జరుపుతున్న ఉద్యమాన్ని నిర్మించి ఖానూనులో ఎప్పటికప్పుడు మార్పులు చేయించుకుంటూ, అధిక సౌకర్యాలు చేకూర్చుకున్నారు. అట్టి ప్రయత్నాలు మనహైదరాబాదు రాష్ట్రశాసనసభలో కూడా జరిగి విఫలమయ్యాయి. దీనికి కారణము మినిస్టరీ మనఉద్యమం బలహీనతయే.

ఖానూనుమీద పోరాడి కొన్ని సౌకర్యాలు సికింద్రాబాద్‌లోని కొన్ని దుకాణాలకు కొంతవరకే అమలుజరుగుతున్నాయి. మొత్తము సికింద్రాబాదు లోని గుమాస్తాలందరు వీటిని పొందలేక పోతున్నారు. ఖానూను ప్రకారము ఎనిమిదిగంటలు పనిఉన్నా, ఆచరణలో మాత్రం పది, పన్నెండు గంటలు పని చేయడం ఇప్పటికీ తప్పడంలేదు. వారానికొకరోజు దుకాణాలు పూర్తిగా బందుచేసి గుమాస్తాలకు సెలవు ఇవ్వాలెననే ఖానూను చెప్పుచున్నప్పటికీ, క్రమంగా రెండు, మూడుబజార్లు తప్ప మిగతా బజారువాండ్లు పాటించడమేలేదు.

పనిచేయండి తొలగించబడిన గుమాస్తాలకేసులను లేబర్‌కోర్టు పరిశీలించి తొందరగా పరిష్కారము చేయకపోవడమువలన జనమున్నందువల్ల నిరుద్యోగముతో బాధపడుతూ, గుమాస్తాలు కోర్టుచుట్టూతిరుగుతూ యెన్నో కష్టాలకు గురిఅగుచున్నారు.

రాష్ట్రములోశాంతి వ్యాపారానికి కేంద్రమయిన సికింద్రాబాదు నగరం మరియు రాజధాని నగరమయిన హైదరాబాదులలోనే ఖానూను అమలు జరుగకపోతేగాఉంటే, రాష్ట్రం మొత్తం పరిస్థితి ఏ విధంగా ఉందో వూహించుకోవచ్చు.

మనబలాన్ని సమీకరించి, సంఘ అర్థికస్థితిని గట్టిపరచి సంఘబలశక్తితో ఖానూను సక్రమ అమలుకు తీవ్రఆందోళన చేయవలసి యున్నది.

మనము సాధించిన విషయాలను దృఢపరచుకొని, ఖానూను అన్నిదుకాణాలకు వర్తింపజేసి, సక్రమంగా అమలుజరిగేటట్లు చేయడానికి, ప్రొవిడెంటు ఫండు మొదలుగాగల ఇంకా ఎక్కువ సహాయాలను కలుగజేసే సవరణలను ఖానూనులో తెచ్చేందుకు, హాలీడేకము అంతే మొత్తంతక్కువలో పొందగలందులకు, సహకార పద్ధతులపై ఇండ్లు కట్టుకొనుటకై మనమంతా దృఢసంకల్పులమై ఐక్యతతో ముందుకు కదులుదాం. సంఘములో అందరమునభ్యులు గాజేరి సంఘాన్ని కండుకోటలా నిర్మించుకుందాం.

సికింద్రాబాదు గుమాస్తాల సంఘ ఐదవవార్షిక మహాసభ జరుగవలసి యున్నది. దానికిముందు సభ్యత్వము పూర్తిచేయాలి, అందుకుగాను అన్ని వ్యాపార సంస్థలలోగల మొత్తంగుమాస్తాలను సంఘములో సభ్యులుగా చేర్పించగలందులకు, కొందరు కార్యకర్తలు జతవారీగా సభ్యత్వయాత్రలు తీసుకున్నారు- వారు మీవద్దకు వచ్చినప్పుడు సభ్యత్వరుసుము సంవత్సరానికి బాలురుకు అణాలు పెంటునే చెల్లించి సభ్యులుగా చేరవలెనని సికింద్రాబాదులోని మొత్తంగుమాస్తాలను కోరుచున్నాము.

దళితజాతిసంఘం హాయిద్రాబాదుశాఖ శ్రీ శ్రీనివాసరావు అధ్యక్షులుగా, శ్రీ పి. రామస్వామి కార్యదర్శిగా ఏర్పాటుచేయబడింది-

నగరంలో ఈజిప్టు ఉపప్రధాని

హాయిద్రాబాద్, సెప్టెం 16

ఈజిప్టు ఉపప్రధాని కర్నల్ కమాండర్ గామెల్‌నలీం నిన్న మధ్యాహ్నం 2-30 లకు ఢిల్లీనుండి నాగపూర్ మీదుగా ఇక్కడికి వచ్చారు. బేగంపేట విమానాశ్రయంలో ఆయనను ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణరావుగారు, చీఫ్ సెక్రటరీ పి. వి. ఆర్. రావు, ఇ. జి. పి. శివమోహన్ లాల్, పోలీసు కమిషనర్ రంగస్వామి అయ్యంగార్, ఈజిప్టులోని భారత రాయబారి అలీయావర్ జంగ్ కార్యాలయాధికారులు స్వాగతం పలికారు. ఆయన ప్రభుత్వాతిథిగా లేక్‌వ్యూగెస్టు హౌస్‌లో బసచేశారు.

నిన్న సాయంత్రం గామెల్‌నలీం ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. రాత్రి ముఖ్యమంత్రితో మాసాబ్‌ట్యాంక్‌లో విందునుండిరారు. ఈ రోజు గామెల్‌నలీం జటీరవరిత్రశాల కేంద్ర అన్వేషణ శిబిరాన్ని, నిర్మల్ పరిశ్రమ కేంద్రాన్ని సందర్శించి జూబ్లీ బస్సీదులో ప్రార్థనలు జరిపారు.

ఈజిప్టుఉపప్రధానియా సాయంత్రం 4 గంటలకు ప్రత్యేకవిమానంలోపూనా వెళ్ళారు. విమానాశ్రయంలో ఆయనకు ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ వీడ్కోలిచ్చారు.

[ఎ. ఎన్. ఎన్]

వినోబా ఆంధ్ర రాష్ట్రయాత్ర

సర్వసహాయానికి ఆంధ్ర మంత్రివర్గ నిర్ణయం

కర్నూలు, సెప్టెంబర్ 16

అక్టోబరు 1వ తేదీనుండి ప్రారంభమయ్యే ఆంధ్రరాష్ట్ర భూదాన పాదయాత్రలో ఆచార్య వినోబా భావేకు సర్వవిధాలా సాయపడడానికి ఆంధ్ర మంత్రి వర్గం నిశ్చయించింది.

ఖండికలు, చిన్నపల్లెలు మున్నగు వాటికి ప్రాధాన్యంలభించేటట్లుమద్రాసు ఎస్టేట్ భూములచట్టాన్ని సవరించాలని కూడా నిశ్చయించబడింది. లంక భూములను మూడింట ఒకవంతు కౌలుకివ్వాలని మిగిలిన వాటిని వ్యవసాయ కార్మికులకు సహకారసంఘాలకు కేటాయించాలనికూడా ఆంధ్ర మంత్రివర్గం నిశ్చయించింది.

జిల్లాబోర్డుల పునర్నిర్మాణవ్యవహారం పరిశీలనకు కమిటీ వేయాలని నిర్ణయించబడింది-

(యు-పి-ఐ)

కరువుమార్కెటు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు (కల్దారు రేట్లు)

హైదరాబాద్ 15-9-55

120 పేజీల వల్లా ఒక్కంటికి

వరుసు	180-0-0	215-0-0
పెసరుపు	26-9-0	27-0-0
ఉల్లిగడ్డ కొత్తది	7-0-0	12-0-0
ఉల్లిగడ్డ పాతది	20-0-0	22-0-0
చింతపండు	22-0-0	30-0-0
కందులు	27-4-0	27-8-0
తెల్లనువ్వులు	65-0-0	75-0-0
ఇలాతిరలు కలిపినవి (Scuila)		36-8-0
బోధనశనగపప్పు (నం॥ 1 కి)		88-4-0
ఆముదాలు		31-12-0
పెద్దకందిపప్పు		46-0-0
చిన్న కందిపప్పు	43-0-0	44-0-0
శనగపప్పు	33-0-0	38-0-0
పెసరపప్పు	45-0-0	47-0-0
మినుపప్పు	56-0-0	57-0-0
ఆంకపిండి		37-0-0
జొన్నబియ్యం	37-8-0	40-0-0
సింబర్లు	41-8-0	42-0-0
సాంబర్లు	45-0-0	50-0-0
మాకలు	25-0-0	30-0-0
గొట్టెబియ్యం	32-0-0	33-8-0
కందులు పెద్దవి	34-4-0	36-10-0
కందులు చిన్నవి	29-8-0	30-8-0
మినుములు	36-0-0	39-0-0
లంకలు	25-0-0	26-8-0
సెనగలు	25-0-0	29-8-0
బెల్లం	23-0-0	33-0-0
తెల్లజొన్నలు	22-0-0	25-0-0
మిరప కాయలు	90-0-0	115-0-0

16 శేర్లు మణుము

ధనియాలు	10-0-0	11-8-0
సోపు	5-0-0	6-0-0

12 శేర్లు మణుము

అల్లం	3-8-0	4-0-0
యెల్లిగడ్డ	2-8-0	4-0-0
పుచ్చకాయ	10-0-0	10-2-0

40 శేర్ల మణుము

నెయ్యి	95-0-0	115-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకలు పంపవచ్చును తెప్పించుకోవచ్చును

బుల్గానిన్ ఆనారోగ్యం

మాస్కో, సెప్టెం 16

సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ కొద్దిగా 'అనారోగ్యంపాలయ్యాడు' ఇందువలననే నిన్న జరిగిన ప్రధాని ఉర్కో కార్యక్రమానికి స్వాగతమివ్వడానికిగాని, నిన్న జరిగిన అభ్యర్థులు బహిరంగ సభకుగాని ఆయన సంతర్భంలోగాని ఆయనహాజరుకాలేదు.

ఆంధ్ర పి-ఎస్-పి-

జాతీయ కార్యవర్గచర్యల సమర్థన

గుంటూరు, సెప్టెం 16

ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావుగారి అధ్యక్షతన సమావేశమై డా॥ రామమనోహర్ లోహియా ప్రణవ్యతిరేక ప్రవర్తన నుబట్టి జాతీయ కార్యవర్గం క్రమశిక్షణచర్యలను బలపరిచింది.

ఆంధ్ర పి-ఎస్-పి- కార్యవర్గం జాతీయ కార్యవర్గం డా॥ లోహియా తమ బహిష్కరించడం సబబని అభిప్రాయాన్ని వెల్లడించింది. పి.ఎస్.పి.లో సభ్యులుగాఉంటూ కొత్తసోషలిస్టు పార్టీస్థాపనకు గాను ప్రయత్నించేస్తున్న వారికి హెచ్చరికఇవ్వబడింది-

ఈసమావేశానికి అఖిల భారత పి-ఎస్-పి- సంయుక్త కార్యదర్శి శ్రీ జేమ్ భాషిన్ హాజరై జాతీయ కార్యవర్గం విధానాన్ని స్పష్టపరిచారు.

కార్యదర్శి పి-పి-జి- రాజకతిరులు కొత్తపార్టీలోనం పనిచేస్తున్నారు కావున వారుఇక పి-ఎస్.పి.సభ్యులు కారని వారిస్థానే కొత్తవారుఎన్నుకోవాలని తీర్మానించబడింది.

(యు-పి-ఐ)

కాన్పూర్‌లో సాంకేతిక విశ్వవిద్యాలయం

ప్రభుత్వానికి రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ సిఫార్సు

లక్నో, సెప్టెం 16

ఉత్తరప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ నిన్న సమావేశమైనప్పుడు కాన్పూరులో సాంకేతిక 'విద్యకొక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సుచేసే అనధికార తీర్మానాన్ని ఆమోదించినది

శ్రీమతి కారావతి అగర్వాల్ (కాం) కాన్పూరులో ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలనిప్రతిపాదించిన తీర్మానానికి శ్రీబద్రిప్రసాద్ కాకర్ (కాం) ఒకసవరణప్రతిపాదిస్తూఅది సాంకేతికవిద్యా విశ్వవిద్యాలయంగాఉండాలనికోరారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి హరిశ్చంద్రమహతు ముందుముఖ్యాంశం ప్రసంగిస్తూ భారత ప్రభుత్వం సాంకేతికవిద్య విస్తరణకు సంకల్పిస్తున్నదని, ఈ సందర్భంలో కాన్పూరువిషయం పరిగణనలోనున్నదని అన్నారు.



వెద్దగడ బిడ

యీ సాహసాలకు ఒక్క క్షణము కూడా విశ్రాంతి లేదు. కాని స్నానము చేయునప్పుడు ఈ యువ వేళ గడబిడతో పోరిస్తే, స్టైలు మార్కెటులో ఈ యువ వేళ గడబిడ యెందుకనరి కూగడు. ఆదంతా హమామ్ సబ్బుయొక్క ప్రభావం. సాహసాలుచేసేటప్పుడు శరీరంలో విశ్రాంతి పొందుటకు పొరపడం హమామ్ కల్పుని. ఆబుకంటి ప్రకంపలో మామకు నమ్మకములేదు, కాని సాహసాలుచేసేవాళ్ళు తెప్పరివ్వడంకి లేక తెయ్యనివ్వండి, ఒక్క విషయం మాత్రం తప్పక ఒప్పుకొని తీరాలి, అదేమిటంటే స్నానమునకు వినియోగించే సబ్బులలో హమామ్ పర్యాత్రకృష్టమైనది.



అత్యధికదేహమును పొందుటకు

టాటా యొక్క

హమామ్

టాయిలెట్ సబ్బు

టాటా ఆయిల్ మిల్స్

కావలెను

ధారాళంగా తెలుగు, హిందీ, ఉరుదు తెలిసి వర్యటించే సేల్స్‌మన్, లీవర్ బ్రదర్స్ కు కావలెను- మహారాష్ట్ర, కన్నడ భాషలు తెలిసియుండుట మేలు. కనీస విద్యాఅర్హతలు: మెట్రిక్యులేషన్ లేక సీనియర్ కేంబ్రిడ్జి ప్యాసై యుండవలెను. వయస్సు 25 సంవత్సరములకు మించగూడదు. దరఖాస్తుదారు అవివాహితుడుగా ఉండవలెను, తక్షణం, పోస్టు బాక్స్ నం. 476, బొంబాయికి, దరఖాస్తును పంపుడు.



పూరన్ చంద్ రన్‌చోడ్ దాస్ & సన్స్

హైదరాబాద్, & సికింద్రాబాద్,

నేటిరాత్రి 4వ వారం నేటిరాత్రి

సంతోషివారి

'హాహాహాహాహాహా'

తా॥ రంజన, రాధాకృష్ణ, మీర్జాముషీరప్,

రాయల్ హైద్రాబాదు.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 Koll

సిల్వర్ స్క్రీన్స్ రిలీజ్

నేడే చూడండి.

భారతదేశం మొత్తంగా వందలాది కేంద్రాలలో శత దినోత్సవాలు జరుపుకున్న మహోజ్వల కళాఖండం.

ప్యారమౌంట్ టాకీస్, సికింద్రాబాద్

మనోహర పిక్చర్స్ వారి

మనోహర

(తెలుగు)

తారాగణం:- శివాజీగణేశన్, సదాశివరావు, కన్నాంబ, గిరిజ, టి. ఆర్. రాజకుమారి, వగైరా.

ఈ రోజు 3 ఆటలు: 2-30, 6-0 సా॥ 9-0 సా॥

పూర్ణ రిలీజ్.

8వ మహత్తర వారం

వెండితెరమీదవచ్చిన తెలుగు చిత్రములలోకల్లా చాల గొప్పది.

సాధనా వారి

'సంతానం' తెలుగు

తారలు:- సావిత్రి, నాగేశ్వరరావు, యస్.వి. రంగారావు, రేలంగి, శ్రీరంజని, చలం, అమర్‌నాథ్.

సాగర్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ఆటల సమయములు: 3-0, 6-0, 9-30 గం॥

(Cima.) ఆలిండియా ఫిల్మ్ కార్పొరేషన్ రిలీజ్.

తహశీలు ఆఫీసు, తాలూకా వరంగల్.

నెం. 50/13/50 తేది. 13-9-1955

వాది: రేకుల బుచ్చమ్మ విషయము:

ప్రతివాది; రేకుల రాంరెడ్డి. విరానతు పట్ట మా॥ నాకుకల్. శ్రీమతి రేకుల బుచ్చమ్మ జౌజె మల్లారెడ్డి సా॥ పొడిషువల్లి

ఇందుమూలముగా తెలియచేయునది యేమనగా ఈ కార్యాలయములో పైనుదాహరించబడిన విషయ విచారణ నిమిత్తమై ది. 22-9-1955 నిర్ణయించబడినది. కావున స్వయముగా గాని న్యాయవాది ద్వారాగాని హాజరు కావలెను. లేనియెడల చట్టరీత్యా చర్య తీసుకొనబడును. తదుపరి ఎవిధమైన విషయములు ఈకేసును సంబంధించినవి వినబడవు

(సం) పేష్కార్

తహశీలు వరంగల్.

హైద్రాబాదు పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన

నెం. (11) తు. తి. 9-9-1955.

చీఫ్ ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అండ్ బాయిలర్స్, హైద్రాబాదు, అధికారిణియగు మెడికల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పదవికొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ పరీక్షకున రాబోవు ఖాళీకొరకని చదువబడిన గ్రహింపదగినది. ఈ పదవి గెజిటెడ్ ఖాయమైనది మరియు పబ్లిక్ డొమైనుకదని మరియు హైద్రాబాదు సివిల్ సర్వీస్ రూల్సుకు బద్ధమై ఉండును. నియమింపబడిన అభ్యర్థి ఒక సంవత్సరమువరకు ప్రొబేషన్‌మీద ఉండవలయును మరియు డ్యూటీలో చెయ్యి చేరి, హైద్రాబాదు రాష్ట్రములో పని చేయవలసియుండును. ఏ ప్రత్యేక కారణంపై గడువు పొడుగించనియెడల, నియమింపబడిన అర్హుడు అనిన ఒకనెలరోజులలోగా నియమింపబడిన అభ్యర్థి డ్యూటీలో చేరకయెడల నియామకపు ఆర్డరు రద్దుచేయబడును. హైద్రాబాదు రాష్ట్రములో 15 సంవత్సరములు లేక అంతకుపైగా నివసించియున్న భారతజాతీయులు అర్హులు. హైద్రాబాదు గవర్నమెంటు నుండి తొలగింపబడినవారు మరియు నియమింపబడిన అర్హతలుగల గవర్నమెంటు ఉద్యోగులు అర్హులు.

యోగ్యతలు:- (ఎ) గుర్తింపబడిన విశ్వవిద్యాలయము నుండి మెడికల్ అండ్ సర్జరీలో డిగ్రీగాని లేక డిగ్రీకి సమానము గుర్తింపబడిన యం. ఆర్. సి. యస్., యల్. ఆర్. సి. పి. లాంటి డిప్లొమాగాని పొంది యుండవలెను.

(బి) ఏ పారిశ్రామికసంస్థలో గాని లేక ఆసుపత్రిలోగాని మెడికల్ ఆఫీసరుగా కనీసము రెండు సంవత్సరముల అనుభవముకలిగి ఉండవలెను.

విధులు:- కర్మాగారములలో (ఫ్యాక్టరీలలో) మెడికల్ సూపర్‌వైజన్, వృత్తులమూలకముగా వచ్చేవ్యాధులకు సంబంధించిన పని, మరియు 1948 సం॥ ఫ్యాక్టరీస్ అధికారము పారిశ్రామికములలో ఆరోగ్యము గురించిన విషయములను తనఖీచేయుట.

వేతనము:- బి. జి. రు. 250-450- ఇదిగాక నెలకు రు. 50/-లు ప్రైవేటు ప్రాక్టిస్ లేనందుకు అలవెన్సు.

వయస్సు:- 1955 సం॥ అక్టోబరు 4 వ తేదీకి 35 సంవత్సరము లకు ఎక్కువ లేకుండా ఉండవలెను.

నోటు:- గవర్నమెంటు స్టాండింగ్ ఆర్డర్లప్రకారము నిమ్న జాతులు నిమ్నతరగతులకు చెందిన అభ్యర్థుల వయస్సు విషయములోను, హైద్రాబాదు గవర్నమెంటునుండి తొలగింపబడిన వారి వయస్సు విషయములోను, మరియు గవర్నమెంటు ఉద్యోగస్థుల వయస్సు విషయములోను, రియాయతి ఉంటుంది.

సూచనలుగల నిర్ణీత దరఖాస్తుఫారములు యీ కార్యాలయము నుండి ఆఫీసు పనిచేయువేళలయందు (ఉ॥ 10 గం॥ మొదలు 3 గంటల వరకు) రు. 1/- నగదుగా కట్టినగాని లేక రు. 1/- విలువగల క్రాస్డుపోస్టల్ ఆర్డరు హైద్రాబాదు పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం హైద్రాబాదు స్టేటు బ్యాంకు అను చందిన పొందవచ్చును. (చెక్కులు, డ్రాఫ్టులు, మనియార్డర్లు స్టాంపులు అంగీకరింపబడవు)

నియమితి ఫారములపై దరఖాస్తులు రు. 5/- లు క్రాస్డుపోస్టల్, ఆర్డరుతో (షెడ్యూల్డు కులములు, నిమ్నతరగతులకు రు. 1-4-0 లు మాత్రమే) 1955 సం॥ అక్టోబరు 4 వ తేదీకి ముందుగా పంపవలెను.

గవర్నమెంటు ఉద్యోగస్థులు తమ దరఖాస్తులను సరియైనమార్గము ద్వారా పంపవలెను. ప్రభుత్వోద్యోగులు తమ స్వలాభముకొరకు నియమిత ఫారములమీద రెండు దరఖాస్తులు పంపవలెను. ఒక దరఖాస్తు అవసరమైన జాతకమెంట్లతో సరియైనమార్గముద్వారాయు సర్టిఫైచేస్తూ సర్కారి కమీషనుకు పంపవలెను. మిగతా వివరములకు ఈక్రింద వారితో సంప్రదించవలెను.

కార్యదర్శి

పబ్లిక్ సర్వీస్ కమీషన్

ఉమాజ్ మంజిల్, పామండిల్ ప్రక్కన,

సోమాజిగూడ, హైద్రాబాదు (వ)-4.

గ్రామ వార్తలు

అధిక వర్షాల ఇబ్బందులు

సాదుల్లనగరం, సెప్టెం 16

నర్సాపురం తాలూకాలోని తుర్కపల్లి ఖానపురము పట్టిగ్రామాలలో జూన్ 9 నుండి నేటివరకు ఎడతెరపి అధికవర్షాలువలన ఖరీఫు పంటలు పొత్తిగా చెడిపోయినవి. రైతులు అప్పులు తెచ్చి, కల్పులుతీసిన లాభంలేకపోయినది. అధికవిత్తనాలతోపాటు రైతులు మునిగిపోయినారు. ఇప్పుడు వారివద్ద కొంచెంపాటి డబ్బులేదు, తిందామంటే ధాన్యము లేదు, పశువులకు మేతలేదు కడ్డిలేదు, ఖరీఫుపంటలు ఇట్లు నష్టమైనందులకు ఆవి పంటలైనా కుంటిగా లేవు. చెరువులు, కుంటలకు గండ్లుపడి క్రింతమన్న పరిస్థితంతా గంగపాలైపోయినది.

మిగిలిన పరిస్థితి శోచనము సంభవించి కొంత ఎర్రగా మారినది, కొంత పెల్లలోగము కలిగినది. సాదుల్లనగరములో పెద్ద చెరువు అలుగు ప్రతిదినము పారుతూ ఒక వారసూచనమంతో మారిపోయినది. దీనివల్ల కనీసము 50 ఎకరాల ఆలీపంటలు మునిగి పోయినవి. ఈ అధికవర్షాలవల్ల రబ్బీపంటల విత్తనాలు జేయటానికి వీలుకలుపించడము లేదు ప్రభుత్వ తగాలిలుదార్లు మీద రైతులపైన దయతలచి కనీస్థాయి భూములకు పన్నులు మాఫీఇచ్చి బీద రైతులకు ఆధార సహాయం చేయగలరని ప్రజలు కోరుతున్నారు. (పి-ఎ)

వినోబాజయంతి

చేర్యాల, సెప్టెంబర్ 15

చేర్యాల గ్రామకాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యమున 11 వ తేదీన శ్రీ వి. కుల్లారెడ్డిగారి అధ్యక్షతన ఆచార్య వినోబా భావే జన్మదినోత్సవసభ జరుపబడెను. సభలో శ్రీయుతులు తిప్పల లింగయ్య, వి. టి. యాదగిరిరావు, దేవదానము లింగమూర్తి, మురళీధరహరస్వామి, మొదలగువారువారి జీవిత పాత్రిత్యమునుగురించియు, భూదాన కుహితమునుగురించియు వుపన్యసించిరి.

చేర్యాల గ్రామభక్తబృందలి అధ్వర్యమున పదునైదుదినములుండి ప్రతిరాత్రి బాలహరిదాసు శ్రీ పొందురంగాచారిగారిచే భారతకథా కాలక్షేపము అతివైభవముగా జరుపబడుచున్నది. 14 వ తేదీన పట్టాభిషేక మహోత్సవము జరుపబడెను. తరువాత అన్నదానము, భజనలు జరిగినవి.

భువనగిరిలో నాటకప్రదర్శనము

భువనగిరి, సెప్టెంబరు 12

సెప్టెంబరు 10వ తేదీన భువనగిరిలో విద్యార్థి వసతిగృహ సహాయార్థము కన్వీనర్ శ్రీ వి. పురుషోత్తమరెడ్డి హాస్టలు కార్యకర్త అధ్యక్షతన గార్లఅధ్వర్యమున విజయసింహ అను నాటకము విద్యార్థులచే ప్రదర్శింపబడినది. శ్రీయుతి సంఘం లక్ష్మీబాయమ్మగారు ఆరోగ్యశిబిరము 10 గంటలకు భువనగిరికివచ్చి దీపమును 11 గంటలకు ఉన్నతపాఠశాలను సందర్శించి, పగలు 12 గంటలకు మాధ్యమిక ఉన్నతపాఠశాలాపాఠశాలను సందర్శించి ఇంటింటికంటుకు విద్యార్థి వసతి గృహములో విశ్రాంతిదేసిన సమావేశమునకు హాజరై వసతిగృహసంఘంతుండి విద్యార్థి యూనియన్ నుండి సమర్పించిన వినతిపత్రములు స్వీకరించి, సమావేశానంతరము వసతిగృహమునందు విశ్రాంతిదేసినవారిలో పాల్గొన్నారు. సమావేశమున 500 విద్యార్థులు అధికారఅధికార ప్రముఖులు పాల్గొనిరి. రాత్రి 9 గంటలకు భారత్ టాకీస్ నందు విద్యార్థులచే ప్రదర్శింపబడిన విజయసింహ నాటకమునకు శ్రీయుతి లక్ష్మీబాయమ్మగారు అధ్యక్షత వహించి- నాటకములో పాల్గొన్న విద్యార్థులకు విద్యార్థినులకు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులవారు బహుమతులొసంగిరి. (మా. వి.)

నాగార్జునపురం ప్రజల ఇక్కట్లు

మెదక్, సెప్టెం 16

శ్రీయుతులు జె. రాంరెడ్డి (ఎం. ఎల్. ఎ), గోపాల్‌రెడ్డి (ఇంజినీర్), నరసింహం (తాలూకా ఇరిగేషన్ ఆఫీసర్) గార్లు సంగారెడ్డి తాలూకా నాగార్జునపురానికి 11వ తేదీన వెళ్ళి అధికవర్షాల వల్ల నష్టపడిన ప్రజల కష్టనష్టాలను సూక్ష్మ పర్యవేక్షణ చేశారు.

ఈ గ్రామములో పల్లపు ప్రాంతాలన్నీ జల మయమయ్యాయి. తడి లేకుండా లేని ప్రాంతములేదు. బాగా ఉండేందుకు ప్రజలకడ్డీమీద పడుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటున్నది. ప్రజలకు వైద్యసౌకర్యాలతో ఒక హెల్తు ఇన్‌స్పెక్టర్‌ను ఆర్పాటు చేయవలసి ఉన్నది.

జాల్నా స్టేషన్‌లో ప్రమాదం

జాల్నా, సెప్టెం 16

జాల్నా రైల్వేస్టేషన్‌లో సెప్టెంబరు 12 వ తేదీన రషీద్‌అలీ యనువాడు రైలుకింద పడి చనిపోయాడు. ఈతడు ప్రమాదవశాత్తు రైలుకింద పడినట్లు తెలుస్తున్నది. రైల్వేపోలీసులు విచారణ సాగిస్తున్నారు.

ఇటీవలి అధిక వర్షాలవల్ల స్థానికంగా ఒక ఇల్లుకూలి ఒక స్త్రీ ఆమె కూతురు చనిపోయారు.

తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు గణపతిరావు రత్నపార్కు అధ్యక్షతన జల్నాపూర్‌లో గ్రామ కాంగ్రెస్‌తరఫున వినోబాజయంతి జరుపబడింది.

నల్లగొండజిల్లాలో పదయాత్ర

నల్లగొండ, సెప్టెం 16

నల్లగొండజిల్లా భూదాన సమితి కన్వీనర్ శ్రీ మాదిరెడ్డి రాత్రి, సర్వోదయోద్యమానికి చెందిన శ్రీ ఎస్. నారాయణరెడ్డిగార్లు పదయాత్ర మొదలు 90 ఎకరాలు సేకరించారు. ఈనెల అక్టోబరు 2 న మరోసారి పదయాత్ర జరిపి 10 వేలఎకరాల టార్గెట్ సేకరణకు దోహదపడుతారు.

వంటలపరిస్థితి

ఖమ్మం, సెప్టెం 16

ఆగస్టు ఆఖరువారంలో జిల్లాలో వర్షాలుకురిసి ఇన్నాళ్ళు లేని ఇరిగేషన్ సౌకర్యాలు లభించాయి- జేశవల్లిలో ఒకరాత్రి 7 అంగుళాలవర్షం కురిసి జేశవల్లిచెరువు నిండిపోయింది. సుమారు 60 చెరువులకు గండ్లుపడ్డాయి- ఇందులో 50 చెరువులగండ్లు రిపెయ్యాళాఖాన్, గ్రామస్థులుకలిసి పూడ్చారు. ఈఅకస్మికులలోనాట్లు పూర్తయ్యాయి, వర్షాలు ఒక్కసారిగా అధికంగాకురిసినందున పంటమొత్తం ఇప్పివరకువరే ఉండకపు భావించవలసియున్నది. ఇంకా ఎన్నడు వర్షాలుకురిస్తే పంటలు నాశనంకాగలవని. చేనుసెనగపంట వస్తుతానికి బాగాఉంది. పెసల పంటమొత్తం దెబ్బతిన్నది. వర్షాల వల్లనీల బురదగాఉంది. అందుకై రాబోయేపంటకు విత్తడం ఆలస్యంకాగలదు.

హిందీ, సంస్కృత తరగతులు

ఖమ్మం, సెప్టెం 16

స్థానిక నుంచి పల్లన్న, నగరంలో హిందీ, సంస్కృతతరగతులు నడుపబడుతున్నాయి. పరిచయ, అభిజ్ఞ, సమర్థ, కోవిదపరీక్షలకు చిత్తూరు సంస్కృత భాషా ప్రచారిణీ సభవారు నిర్వహిస్తున్నారు. బాలికలకు యీ తరగతులు వేరుగా బాలికల పాఠశాలలో నిర్వహింపబడుతున్నవి. హైద్రాబాద్ హిందీ ప్రచారసంఘాధ్యక్షుల నగరంలో మధ్యమ, రాష్ట్రభాష మున్నగు పరీక్షలకుకూడా తరగతులు నడుస్తున్నవి. దరఖాస్తులు ఖమ్మం హిందీ ప్రచారక శ్రీ జి. నరసింహశాస్త్రి గారికి పంపాలి.

(స్వ. వి)

రైతులపై కమ్యూనిస్టుల ఆంక్ష!

ఖమ్మం, సెప్టెం 16

ఖమ్మంతాలూకాకైకొండైగూడెం కమ్యూనిస్టుపార్టీ గ్రామంలోనొందరు రైతులమీద సాంఘిక ఆంక్షలు అమలుజరుపుతున్నారని తెలుస్తున్నది. పి. సి. సి. అధ్యక్షులు ఖమ్మంవచ్చినప్పుడు జరిగిన బహిరంగసభలో ఆరైతులు పాల్గొనడమే వారుచేసిన ఘోరాపరాధం! (స్వ. వి)

వినోబాజయంతి సభ

సుల్తానాబాద్, సెప్టెం 16

సుల్తానాబాద్ టి. సి. సి. యువజన కాంగ్రెసుసభ్యులు ఎల్లడే గ్రామానికి కాలినడకనవెళ్ళి అక్కడ జరిగిన వినోబాజయంతి ఉత్సవంలో పాల్గొన్నారు- దారిలోపినపర్సాపూర్ హరిజనకాలనీని దర్శించారు. అక్కడప్రజలు చాల ఇరుకుగా కట్టబడి ఉన్నందున తమకు వేరే ప్రదేశంకృషిగ్రామాన్నైనా చూపవలసిందిగా హరిజనులు టి. సి. సి. అధ్యక్షుని కోరారు. సర్సాపూర్ గ్రామస్థులు హరిజనుల ఇళ్ళకోసమై భూమిని దానంచేయడానికి అంగీకారం తెలిపారుకూడా. ఎల్లడే గ్రామంలో పంచాయతీ కమిటీసభ్యులు గ్రామస్థులు వీరికి ఘనస్వాగతమిచ్చారు.

యువజన కాంగ్రెస్‌కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగసభకు 3 వేలమంది వచ్చారు. టి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రరావుప్రసంగించారు. తరువాత భూదానయజ్ఞం (ప్రసరింపబడినది. అందులో రైతు పాత్రధారి టి. సి. సి. కార్యదర్శియగు శ్రీ పి. వి. కృష్ణారావు భూదానానికై విజ్ఞప్తిచేశారు. మొదట శ్రీ వెంకట్రావుదేశాయి 28 ఎకరాల 13 గుంటల భూదానం కావించారు. తరువాత మరి 7 గురు భూదానంచేశారు. శ్రీ వి. హనుమంతరావుగారు ఏడాదికి 12 రూపాయల నామత్తదానాన్ని ప్రకటించారు.

ఆ పిమ్మట బుర్రకథ కార్యక్రమం జరిగింది.

భూదాన కార్యకర్తల సమావేశం

కరీంనగర్, సెప్టెం 16

కరీంనగర్ జిల్లా భూదాన కార్యకర్తల సమావేశం - రాజకీయ పక్షాలవిషయములు లేకుండా డి-పి-సి కార్యాలయంలో సెప్టెంబరు 30వ తేదీసాయంత్రం జరుగుతుంది.

వినోబాజీ రాష్ట్ర మాత్ర ప్రారంభం కావడానికింకా మూడు నెలలుండి ఈలోగా కరీంనగర్ జిల్లాకోటా 6 వేల ఎకరాలు సేకరింపబడవలసి ఉంది. ఇందు నిమిత్తం జిల్లా ఆధ్వర్యసంఘం ఏర్పాటు కావడానికి ఈ సమావేశం ఉద్దేశింపబడుతున్నది. (ఎ-ఎన్-ఎస్)

స్థానికవార్తలు

కే. ఇ. ఎం. ఆసుపత్రి

గౌరవ నేత్ర వైద్యనిపుణుడు డా॥ జి. పి. బిల్లిమోరియా 15 వ తేదీన బొంబాయిలో చనిపోయారు.

హైద్రాబాద్ హిందీప్రేమీ

ఉండలి తరఫున ఆదివారంసాయంత్రం 6 గంటలకు హైద్రాబాద్ హిందీ ప్రచార సంఘ కార్యాలయం [కాచిగుడా స్టేషన్‌రోడ్] లో శ్రీ దేవీసింగ్ చౌహాన్ అధ్యక్షతన వందభాషా కవిసమ్మేళనం జరుగనుంది.

వైదికధర్మప్రచారము ఆర్యసమాజము

గోషామహల్ వారిచే ది. 18-9-55 ఆదివారం ఉదయం 7-30 గంటలకు చందూలాల్ జ్ఞాన ప్రకాశ గ్రంథాలయములో యజ్ఞము ఈశ్వర ప్రార్థనలు శ్రీ రమేశచంద్ర గారిచే భజనలు శ్రీ కే. శంకరయ్య ఆర్యగారిచే వైదికధర్మము మరియు గోవధ వ్యతిరేక ఉపన్యాసము జరుగును. సాయంత్రం 7 గంటలకు పుల్లిబాలురి మైదానంలో శ్రీ నాగరాజుగారికి రాష్ట్రీయుభజనలు శ్రీతుకోద్రగ్రాశ్రీ శ్రీ డి. సత్యనారాయణ శాస్త్రిగారిచే వర్తమానధర్మముయొక్క విషయముపై ఉపన్యాసము జరుగును.

ముఖ్యమంత్రికి గుల్బర్గా డి. సి. సి. విజ్ఞప్తి

హైద్రాబాద్, సెప్టెం 16

ఇటీవలి అధికవర్షాలవల్ల నష్టపడిన రైతులకు తక్షణమే సహాయం జరుగవలసిందిగా గుల్బర్గా జిల్లా కాంగ్రెస్ కమిటీ రాష్ట్రముఖ్యమంత్రికాకవిజ్ఞప్తి కావించింది. జిల్లాలో ఖరీఫ్ పంటలన్నీ దెబ్బతిన్నాయి. జిల్లా ప్రధాన స్థలాల్లో ఇటీవలి వర్షపాతంఇలాఉంది: చించోలి 37 అంగుళాలు, అలాంద్ 35, గుల్బర్గా 23, యాద్గిర్ 35, శాందూర్ 3?, కోడంగల్ 33, సేడం 33, అఫజల్‌పూర్ 30 అంగుళాలు.

భూమిస్తుతిరెవిషన్, తకావీ అప్పు వసూళ్ళ నిలుపుదల, సహకారసంఘాల ద్వారా ఋణాలు, ఇతర ప్రభుత్వ అప్పుల వసూళ్ళ నిలుపుదల, సహాయ కార్యక్రమాలకై తక్కువగా రు. 5 లక్షల కేటాయింపులను డి. సి. సి. ప్రభుత్వానికి సూచించింది.

భూదాన శిబిరం

హైద్రాబాద్, సెప్టెంబర్ 16

రెసిడెన్సీవద్ద ఏర్పాటు చేయబడిన భూదాన శిబిరంలో భూదాన సారస్వతం అమ్ముకం ప్రోత్సాహకరంగానే సాగుతున్నది. పైగా కార్యకర్తలు వివిధప్రాంతాల్లో పర్యటించి భూదాన సారస్వతం అమ్ముకున్నారు. ఉదయం 5 నుండి 6-30 వరకు భూదానశిబిరం వద్ద ఆరోగ్యప్రార్థనలుజరుగుతున్నాయి- 6-30 నుండి 6-30 వరకు భూదానోద్యమపై పాటలతో ప్రభాతఫేరీలు జరుగుతున్నాయి. భూదాన సారస్వత ప్రచారకుడు శ్రీ రాజకృష్ణ భూతో సాయంత్రం 2 నుండి 7వరకు భూదాన శిబిరంలోనే ఉపస్థితులవుతున్నారు.

పి అండ్ డబ్ల్యు పార్టి

హైద్రాబాద్, సెప్టెం 15

ఈనెల 10, 11 తేదీల్లో సమావేశమైన పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యవర్గం గోదావరి సత్యాగ్రహంపై పోలీసుచర్యను కాల్పులను నిరసిస్తూ తీర్మానించింది. గోదావరిముక్తికి ఏవర్యమైనా తీసుకోవాలని సత్యాగ్రహాన్ని విరమించవలసిందని కూడా పి. అండ్ డబ్ల్యు. పార్టి ఒక తీర్మానంలో పేర్కొంది. భూపంపిణీ రెవిషనీను తక్కువ అప్పులను ఉంజాయి చేయవలసిందిగా ప్రభుత్వాన్నికోరింది.

పాట్నాలో విద్యార్థులపై పోలీసు కాల్పులను నిరసిస్తూ మరొక తీర్మానం చేయబడింది. (ఎ-ఎన్-ఎస్)

రైలుక్రిందపడి ప్రమాదం

హైద్రాబాదు, సెప్టెం 16

సాయన్న అను 51 సంవత్సరాల గుమస్తా శ్రీ నాంపల్లి స్టేషనువద్ద ఒక రైల్వే బోగీక్రిందపడి కాళ్ళు కోల్పోగొట్టుకొన్నది. ఆమెను గత సోమవారంనాడు సివిల్ ఆసుపత్రిలో చేర్చారు.

వరదబాధితులు

అమెరికా రెడ్‌క్రాస్‌సంస్థ సహాయం

వాషింగ్టన్, సెప్టెం 16

ఇండియా పాకిస్థాన్‌లలోని వరదబాధితుల సహాయార్థం ఒక లక్ష డాలర్ల విలువగల వస్త్రములను వంటకు కట్టెలు అమెరికా రెడ్‌క్రాస్ సంస్థవారు ప్రకటించారు.

ఈ రెండుదేశాలలో ప్రతివారికి అత్యవసరంగా కావలసిన వస్తువులను సరఫరాచేయు నిమిత్తము అమెరికా రెడ్‌క్రాస్‌సంస్థవారు రెండు కోట్ల 50 వేల డాలర్లను కేటాయించారు. ముందుగా ఈ రెండు దేశాలలోని వరదబాధితుల సహాయార్థం రెండు వేల డాలర్లను విలువచేసే దుస్తులు వగైరాలు ఓడలలో పంపబడ్డాయి.

అమెరికాలోనూ 25 దేశాల రెడ్‌క్రాస్‌సంస్థలు భారతదేశపుల సహాయాన్ని పంపాయి. అమెరికా రెడ్‌క్రాసుసంస్థ తెలియజేసింది. పాకిస్థానుకు మొత్తం 15 దేశాలు సహాయం పంపాయి.

అఖిలభారత విద్యాసమితి 30 వ మహాసభ

న్యూఢిల్లీ, సెప్టెం 16

30 వ అఖిలభారత విద్యాసమితి మహాసభ డిసెంబర్ 29 నుండి యిక్కడికి విశ్వవిద్యాలయ ఆవరణలో ప్రారంభమౌతుంది.

ఢిల్లీగవర్నరు ముఖ్యమంత్రి సర్దార్ సుఖ్‌దేవ్ సింగ్ ఆహ్వాన సంఘాధ్యక్షులు డా॥ ఎ. ఎన్. బెర్జీ అధ్యక్షులుగా, శ్రీ ఎస్. సి. దత్తా, లాలా ఓంకార్‌నాథ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా నిర్వాహణ చేయడానికి ఒక కార్యవర్గం ఏర్పడింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు	సెప్టెం 16
ప్రారంభం	32.85
ముగింపు	32.82

అందరికీ కావాలిట

JB

జే. బి.

క్లోత్ మర్చంట్

తయారు చేయువారు.

జే. బి. మంగారాం

అండ్ కం.

హైదరాబాద్-(దక్కన్.)

జే. బి. యమ్, క్విజ్ కాంపిటిషన్‌లో చేరండి. ఫారములు మా లోకల్ ఏజంట్ల వద్ద దొరుకును,

కె. మోతిరామ్ అండ్ కో,

అబిడ్ రోడ్,

హైద్రాబాద్, స్టేషనరీ.

మార్కెటర్స్ ఆఫ్ జనరల్ బజార్ సికింద్రాబాద్.

దక్షిణ కొరియా

మంత్రివర్గ పునర్నిర్మాణం

సియోల్ సెప్టెం 16

దక్షిణ కొరియా నేషనల్ అసెంబ్లీలో ప్రభుత్వాధ్యక్ష విధానం తీవ్ర విరుద్ధము మరికొంతమంది కాపుకు ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ నేడు కన్ మంత్రివర్గాన్ని పునర్నిర్మించాడు.

నేషనల్ అసెంబ్లీలో ప్రభుత్వాధ్యక్ష విధానంపై అభిశంసన తీర్మానం నెగ్గలక అను హామీతో నిన్నటి 10 మంది మంత్రులు రాజీనామాఇచ్చారు.

మంత్రివర్గం నేడు పునర్నిర్మించవలసి జాతీయ, రక్షణ, న్యాయశాఖా మంత్రులు మాత్రం మార్చబడ్డారు. మిగిలిన 3 మంది మాత్రం యథాతథంగా ఉన్నారు.

8 వ మహత్తర వారము

నటినిజయ్‌వంత్ ..... ఇంత అందముగాను ఉల్లాసముగాను ఎప్పుడు లేదు,
దేవ్ ఆనంద్ ..... ఇంత చొరవగాను, హాస్యముగాను, ఎప్పుడు లేదు
ప్రాణ్ ..... ఇంత కపటిగాను, దుర్మార్గముగాను, ఎప్పుడు లేదు,
నిరూపరాయ్ ..... ఇంత మనసుకరిగించునట్లు మనోహరముగా, ఎన్నడూ లేదు.

ఫిలిమ్‌స్థాన్ వారి

"ముసీంజీ"

తా॥ నళినిజయవంత్, దేవానంద్, నిరుపరాయ్, ప్రాణ్.

దర్శకత్వము:- సుబోధ్ ముఖర్జి.

సంగీతము:- యస్. డి. బర్మన్.

అశోక్ పుత్లీబావులి, హైద్రాబాద్.

[Trupix.] నేడు 3 ఆటలు. 3-30, 6-30, 9-30 గం॥

నేటి రాత్రి శ్రీమహావిష్ణు యొక్క 5 వ అవతారమయిన వామనావతారము. నేటి రాత్రి

బాంబె ఫిలిమ్ ప్రొడక్షన్స్ వారి

'వామనావతార్'



(బలిచక్రవర్తి కథ)

తా॥ నరుపరాయ్, త్రిలోకకపూర్, సఫూ, ప్రవీణకుమార్, బిపిన్‌గుప్త, రూప్‌లక్ష్మి, యశోధరకట్జు.

దర్శకత్వం:- రామన్. బి. దేశాయ్. సంగీతము:- అవినాష్ వ్యాస్.

పాటలు:- ప్రదీప్. లిరిక్స్:- నీపాలి.

ప్రభాత్ హయిద్రాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు.

[Trupix.] జగత్ పిక్చర్స్ విడుదల.

క్రిక్కిరిసిన జనసమూహముతో నడచుచున్నది.

శ్రీకు, భర్త గొప్ప ఆస్తి మరియు మూర్తీభవించిన ప్రత్యక్షదైవము: దక్షిణ దేశమంతటను రోమాంచము కలుగునట్లు చేసిన చిత్రరాజ్యము;

నారాయన్ అండ్ కం. వారి

'కనవే కనకంత దైవం'

ఇప్పుడు వెండితెరమీద తెలుగు ప్రేక్షకులను ఆనందపరచుటకువచ్చుచున్నది

'పతియే ప్రత్యక్ష దైవం'

తా॥ అంజలి- నాగయ్య- లలిత- గణేశన్- ముత్తులక్ష్మి, రామస్వామి, గేవాకలర్ నృత్యములను మొదటి పర్యాయముచూచి ఆనందించండి.

చిత్రా టాకీస్ — సికింద్రాబాదు.

ఆటల సమయములు:- 2-30, 6-0, 9-30 గం॥

Cima.) రాజశ్రీ రిలీజ్

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.